https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

ఆదివారం | 09-03- 2025 సంపుటి: 15 , సంచిక: 339 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## సుదీర్ఘ పోరాటల ఫలితంగా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- మహిళా దినోత్సవ పోరాటస్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం
- సిఐటియు మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి
- గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్



గండిపేట్, మర్చి 08, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ పీరంచెరువు వార్డ్ ఆఫీస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది.సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రామిక మహిళ సభ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు తమపై జరుగుతున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపుకు, పని పరిస్థితుల మెరుగుకై, కనీస వేతనం పెరిగిన ధరలకు వేతనాల పెంపుకై, ఓటు హక్కుకై ఉద్యోగ భద్రత సుదీర్ఘ పోరాటల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏండ్ల చరిత్ర ఉందని, అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు. తరతరాల నుండి మన సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయిలో వేళ్ళూలుకొని ఉండటంమూలాన మహిళలు అవమానాలకు, హింసకు, దాడులకు గురౌతూనే ఉన్నారన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతిని సాధించామని అభివృద్ధి వైపుకు దూసుకుపోతున్నామని మన పాలకులు చెప్పుకుంటున్నప్పటికీ ఆడ పిల్లలపై, మహిళలపై అత్యాచారాలు, హింసాత్మక దాడులు, ప్రేమోన్మాద హత్యలు పెరుగుతున్నాయని, ఖాఫ్ పంచాయతీల పేరిట, పరువు హత్యల పేరిట,వరకట్న దురాచారాల పేరిట,గృహ హింస పేరిట భారతదేశ వ్యాప్తంగా దళిత, వెనుకబడిన, ముస్లిం, మైనారిటీ, గిరిజన,ఆదివాసీ మహిళలపై అమానుషంగా దాడులూ, హింస పెచ్చరిల్లుతుందన్నారు. ప్రభుత్వాలు మహిళాభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుక తిరుగుతున్నప్పటికీ శ్రామిక మహిళలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో ప్రభుత్వం మొండిచెయ్యే చూపెడతావుందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ఆదాయ అసమానతలు, శ్రమదోపిడీ వల్ల శ్రామిక మహిళలు కునారిల్లిపోతున్నారు అని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్ సుభాష్ నరేందర్ తోఫిక్ జగన్మోహన్రావు, లక్ష్మీనారాయణ, శ్రీధర్,నవీన్.మల్లేష్, వెంకటేష్ కృష్ణ. రామాంజనేయులు భారతమ్మ అంజమ్మ జే అంజమ్మ,లీలావణ్య, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక



- అధ్యక్షుడుగా ఎడ్ల వెంకటేష్
- ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాములు

మహేశ్వరం, మర్చి 08,ప్రజా కలం)

తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం సెంట్రల్ కమిటీ కోశాధికారి మహేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి భూసరమోని జంగయ్య ముదిరాజ్ , ఉపాధ్యక్షుడు వాయిల్లా ధనరాజ్ ముదిరాజ్, కీర్తి వెంకటరమణ ముదిరాజ్, కోశాధికారి రాజమోని మహేష్ ముదిరాజ్ కార్యవర్గ సభ్యుడు కాలువ విష్ణువర్ధన్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన జంగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ముదిరాజ్ ఉద్యోగులు ఉపాధ్యాయులను వారి సమస్యలపై తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. సంఘం ను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ ఉద్యోగులందరూ కృషి చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమం రంగా రెడ్డి నూతన కార్యవర్గాన్ని ఈ ఎన్నికను పర్యవేక్షించారు.
నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .
అధ్యక్షుడు ఎడ్ల వెంకటేష్
ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాములు
ఉపాధ్యక్షులు గా బూసరమోని శంకర్ , సంఘనమోని భాస్కర్ ,డాక్టర్ బాలకృష్ణ ,నీరటి నరసింహ జైంట్ సెక్రటరీలుగా పిల్లి రవీందర్, పిట్టల రాజేశ్వర్, గూడెం సుదర్శన్ ,రాజమోని చరణ్, కోశాధికారిగా సప్పిడి మహేష్, పబ్లిసిటీ సెక్రటరీ గా మంగ రమేష్, ఈసీ మెంబర్లుగా అంకర్ల మహదేవ్, గూళ్ళ అశోక్ కుమార్, పి జంగయ్య, యాట ప్రేమ్ కుమార్, ముఖ్య సలహాదారులుగా డాక్టర్ ఎడ్ల కల్లేశ్ ,యాట వెంకటేష్ కార్యవర్గంగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న వివిధ మండలాల గడ్డి నరసింహ,సాయిబాబా, ఎడ్ల నరసింహ, పొలమోని సత్యనారాయణ, తెరటి సుధాకర్, పొలమోని ప్రశాంత్, కొరివి బాలకృష్ణ , కే గిరీష్ కుమార్, పి మనోహర్, కందుల రాజు, ఏ శివకుమార్, కే శంకరయ్య, లింగం, రామచంద్ర మరియు రంగారెడ్డి ముదిరాజ్ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.



## ఆడపడుచులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్



మహేశ్వరం, మర్చి 08, (ప్రజా కలం)

సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణిస్తున్న ఆడపడుచులకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో మహిళాశక్తి చాటుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమ్మలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని గుర్తు చేశారు.

మహిళలు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా పనిచేస్తున్నారని రాబోయే కాలంలో మహిళలదే పై చెయ్ అవుతుందన ఎవరికి భయపడకుండా మహిళలకు ముందుకు సాగిపోవాలని అన్నారు. మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షుడిగా నడికుడ శివ నియామకం

- కేఎల్ఆర్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న నడికుడ శివ

మహేశ్వరం, మర్చి 08, (ప్రజా కలం)



మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షుడిగా నడికుడ శివ నియమితులయ్యారు.మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నడికుడ శివ తన నియామక పత్రాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా నడికుడ శివ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నా వంతు కృషి చేస్తానని కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు,వారి హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ మార్గదర్శకత్వంలో పని చేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు దేప భాస్కర్ రెడ్డి టీపిసిసి మెంబర్,నందిగామ నర్సింహ్మా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్,బొక్క జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,రాజు నాయక్ మహేశ్వరం మండలం మాజీ ఎస్టీసీఎల్ అధ్యక్షులు,శశికాంత్ నాగిరెడ్డిపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు,కొండూరి గణేష్ నాగిరెడ్డిపల్లి గ్రామ ఉపాధ్యక్షులు, నడికుడ కార్తీక్ నారెడ్డిపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు,ఎర్ర నవీన్ కుమార్ అమీర్పేట్ సోషల్ మీడియా అధ్యక్షులు.ఈ సందర్భంగా నడికుడ శివ కి అభినందనలు తెలియజేస్తూ,కార్మికుల హక్కుల కోసం ఆయన కృషి చేయాలని కోరారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి బట్టలు మూడు తులాల వెండి అందజేసిన జుర్కి రమేష్ పటేల్ సంకీర్తన దంపతులు

ప్రజా కలం (శంషాబాద్)



పెళ్లికి బట్టలు మూడు తులాల వెండి ని జుర్కి రమేష్ పటేల్ సంకీర్తన

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి బట్టలు మూడు తులాల వెండి ని జుర్కి రమేష్ పటేల్ సంకీర్తన దంపతులు అందజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం పిల్లోనిగూడ గ్రామ నివాసి పానుగంటి ఈశ్వర్ యాదమ్మ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి బట్టలు మూడు తులాల వెండి ని జుర్కి రమేష్ పటేల్ సంకీర్తన దంపతులు వారికి అందజేశారు. పేదింటి బిడ్డకు సహాయం చేయడం సంతోషంగా ఉందని జుర్కి రమేష్ పటేల్ సంకీర్తన దంపతులు అన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**మహిళా దినోత్సవ సందర్భంగా రిపోర్టర్ రాజేశ్వరిని సన్మానించిన మహేశ్వరం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా**

మహేశ్వరం, మర్చి 08, (ప్రజా కలం)






సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం రిపోర్టర్లు

మహేశ్వరం మహిళా దినోత్సవం సందర్భంగా మహేశ్వరం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మహిళా జర్నలిస్ట్ అయిన ఐడి టీవీ రిపోర్టర్ రాజేశ్వరిని మహేశ్వరం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు అందరూ కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బంటు వెంకటేష్, తడక నర్సింహా,సంతోష్ కుమార్, భాస్కర్, సాయి,రాజేష్,నాగేష్. శివ పాల్గొన్నారు.



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, మార్చి 9, 2025




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు




ఎండపల్లి మార్చి 08: (ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో మహిళా ఉపాధి హామీ కూలీల తో ఎండపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడు గోపినవేణి గంగాచలం మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల అందరికి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కరువు పనికాడికి వెళ్లి మహిళ ఉపాధి హామీ కూలీలతో కలిసి కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గంగాచలం మాట్లడుతు మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుంది మహళలు బాగుంటేనే ఈ రాష్ట్రం దేశం బాగుంటుంది అని తెలిపారు. ఒక్క మగవారి విజయం వెనుకల ఒక్క తల్లి గాని ఒక్క అక్క చెల్లి కూతురు గాని ఎవరో ఒక్క స్త్రీ మూర్తి ఉండే ఉంటారు ఎక్కడ స్త్రీలు పూజింపబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని స్త్రీ లేక పోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు స్త్రీ లేకపోతే అసలు సృష్టె లేదు కంటి కాపాల కాపాడే స్త్రీ మూర్తి కి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపార ప్రభుత్వం సకాలంలో మహిళల అభ్యున్నతి సాధికారతకు పెద్దపిట వేస్తూ అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్స హించాలని కోరారు, ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ పిల్డ్అస్టెంట్ బొంగాని శ్రీనివాస్ క్రాంతి, ఉపాధి హామీ కూలీలు మహిళ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ పెండింగ్ కేసులు పరిష్కారం



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి8 (ప్రజాకలం) (మహ్మద్ అజీమ్) :మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్లో ఉన్నటువంటి సివిల్ క్రిమినల్ కేసులను కక్షిదారులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా చాలా సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు వెంకటస్వామి, శంకర్ రెడ్డి, రాజమహమ్మద్, జిల్లా వెంకట నరసయ్య, రాంభూపాల్, సుధాకర్, రాజేందర్, శ్రీనివాస్, స్రవంతి, శ్రీలేఖ, కావ్య, రాజారాం, ఎస్సై కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



మెట్ పల్లి: ప్రతినిధి, మార్చి 8(ప్రజాకలం) (మహ్మద్ అజీమ్) :మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేనేజర్ వెంకటలక్ష్మి మున్సిపల్ మహిళా ఉద్యోగులకు, పారిశుద్ధ్య మహిళ కార్మికులకు శాలువాలతో సన్మానించి మెమొంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్,సంతోష్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ , మధులత, దిలీప్, రవీందర్, ముజీబ్, నాయక్ ,మున్సిపల్ స్టాప్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయతల అరెస్ట్

### - వివరాలు వెల్లడించిన సీఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 8 (ప్రజాకలం) (మహ్మద్ అజీమ్) :గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్లు మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆయన




కథనం ప్రకారం మెట్పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ తన సిబ్బందితో వేంపేట ఎస్ ఆర్ గార్డెన్స్ ముందు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా, ఇద్దరు వ్యక్తులు ఒక మోటారు సైకిల్ పై రాగా వారిని ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద గంజాయి లభించిందన్నారు. వారిని విచారించగా ఎర్రపూర్ తండా ఇబ్రహీంపట్నం మండలంకు చెందిన సునావత్ సాయి నాయక్ అని, రెండవ వ్యక్తి నిర్మల్ జిల్లా సత్తెనపల్లి అజ్మీర శ్రీనివాసు నాయక్ వారిద్దరు కలిసి నిర్మల్ జిల్లాలోని కొమ్మ గూడెం వద్ద చౌహన్ రమేష్ నాయక్ వద్ద 3000 రూపాయలు పెట్టి గంజాయి కొనుక్కొని మెట్టుపల్లిలో వాటిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఎక్కువ ధరకు విక్రయించడానికి వస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వెంటనే వారిని అదుపులోనికి తీసుకొని గంజాయిని బైకును, వారి వద్ద ఉన్న సెల్ ఫోన్ ను, గంజాయిని స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయగా సిఐ నిరంజన్ రెడ్డి వారిని రిమాండ్ కు తరలించి పరారీలో ఉన్న చౌహాన్ రమేష్ ను త్వరలోనే పట్టుకొని తగు చర్య తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి వెల్లడించారు.

### విలేకరి ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న

# ఆర్ఆర్ న్యూస్ విలేకరి అరెస్ట్

**- బ్లాక్ మెయిల్ కు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం - మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి**

**- బాధితులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దు. సమస్య ఏదైనా నేరుగా పోలీస్ ఆఫీసర్లను కలవాలి**

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 8 (ప్రజాకలం) (మహ్మద్ అజీమ్) విలేకరిగా చలామణి అవుతూ అమాయకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ అధికారులపై నిరాధారణ ఆరోపణలు చేస్తున్న గట్టేపల్లి రాజశేఖర్ అనే వ్యక్తిని మెట్ పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి నిందితునికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాజశేఖర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా విలేకరిగా చెప్పుకుంటూ 'ఆర్ ఆర్ న్యూస్' పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడని తెలిపారు. ఇతర ఆదాయ మార్గాలు లేకపోవడంతో విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడన్నారని వెల్లడించారు. వివిధ సమస్యలతో ఉన్న అమాయక ప్రజలను గుర్తించి, తాను విలేకరినని, పోలీసులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి, వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసేవాడన్నారు. గతంలో ఇలా రెండు మూడుసార్లు మెట్‌పల్లి సీఐ వద్దకు కొందరిని తీసుకెళ్లి పైరవీ చేసి డబ్బులు సంపాదించాలని ప్రయత్నించాడన్నారు. అయితే సీఐ పైరవీలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించార న్నారు. దీంతో రాజశేఖర్ సీఐపై కోపం పెంచుకుని, వారి ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించాడన్నారు. ఈ క్రమంలో, ఫిబ్రవరి 12, 2025న రాజేశ్వరరావుపేటలో అక్రమ మొరం రవాణాను అడ్డుకోవడానికి వెళ్లిన ఇరిగేషన్ సబ్-డివిజన్ డీఈఈ





లక్కంపల్లి అరుణోదయ్ కుమార్‌ను కొందరు వ్యక్తులు అడ్డుకుని, బ్లాక్ మెయిల్ చేసి రూ. 1,50,000 వసూలు చేసినట్లు రాజశేఖర్ తెలుసుకున్నాడు. దీంతో రాజశేఖర్ కూడా అరుణోదయ్ కుమార్‌ను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయాలని పథకం వేశాడన్నారు. మార్చి 5, 2025న ఎస్ఆర్ఎస్పీ క్యాంపులో అరుణోదయ్ కుమార్ ఉండగా, రాజశేఖర్ అతన్ని బెదిరించి రూ. 1,00,000 డిమాండ్ చేశాడన్నారు. లేకపోతే తన న్యూస్‌లో తప్పుడు కథనాలు ప్రచురిస్తానని, చంపేస్తానని బెదిరించాడన్నారు. భయపడిన అరుణోదయ్ కుమార్ తన వద్ద ఉన్న రూ. 5,000 రాజశేఖర్‌కు ఇచ్చి, మిగతా డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పాడన్నారు. ఆ తర్వాత, రాజశేఖర్ ఈ విషయాన్ని అడ్డుపెట్టుకుని సీఐ మెట్‌పల్లి, పోలీసుల ప్రతిష్టను దెబ్బతీయాలని భావించి, సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేశాడన్నారు. ఆర్ ఆర్ న్యూస్ తెలంగాణ' అనే వాట్సాప్ గ్రూపులో ఓ రౌడీ షీటర్ ఇరిగేషన్ అధికారి నుండి అక్షరాల 1,50,000 తీసుకున్న రౌడీ షీటర్ స్థానిక సి.ఐ కి ఫిర్యాదు చేసినా పట్టించుకోని సి.ఐ. ఆర్ఆర్ న్యూస్ తెలంగాణకు ఆశ్రయించిన ఇరిగేషన్ అధికారి. సి.ఐ. అని.. ఎవరికి అమ్ముడు పోయారు..?" అనే తప్పుడు కథనాన్ని ప్రచురించాడన్నారు. ఈ వార్తను చూపి అరుణోదయ్ కుమార్‌ను మళ్లీ బ్లాక్ మెయిల్ చేసి మిగతా డబ్బులు డిమాండ్ చేశాడన్నారు. ఇట్టి విషయం అయి అరుణోదయ్ కుమార్, డి ఈ ఈ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు రాజశేఖర్‌పై పి. కిరణ్ కుమార్, ఎస్ఐ కేసు నమోదు చేసి ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఏ.నిరంజన్ రెడ్డి తెలిపారు.

### ప్రయాణికుల సురక్షిత ప్రయాణం,భద్రత కోసం

## కోరుట్ల పట్టణంలో 350 ఆటోలకి కోడ్‌తో అనుసంధానం

**- ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి, మార్చి 8 (ప్రజాకలం) (మహ్మద్ అజీమ్) :మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలు, వృద్ధులు, ప్రయాణికుల సురక్షిత ప్రయాణం ,భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు,సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడీకరించిన సమాచారంను అప్ క్యూ ఆర్ కోడ్ ను కోరుట్ల పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, వృద్ధులు, ప్రయాణికుల సురక్షిత, భద్రత కొరకు మై ఆటో సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంబించడం సంతోషంగా ఉందని అన్నారు. జగిత్యాల జిల్లాలో 4000 లకు పైగా ఆటోలు ఉన్నాయని ఇప్పటి వరకు 2093 లకు పైగా ఆటోలకు క్యూ ఆర్ కోడ్ లను వేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మిగతా ఆటోలో కూడా ఈ యొక్క స్టిక్కరింగ్ వేయడం జరుగుతుందని అన్నారు. ఈ రోజు కోరుట్ల పట్టణంలో సుమారు 350 ఆటో లకు ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా స్టిక్కరింగ్ చేయడం జరిగిందని ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని అన్నారు. ప్రయాణికులకు భద్రత, నమ్మకాన్ని కల్పించాల్సిన అవసరం ఆటో డ్రైవర్లకు ఉందని తెలిపారు. అనే స్టిక్కరింగ్ ద్వారా అనుకోని సంఘటనలు జరిగునప్పుడు తొందరగా గుర్తించవచ్చునని అలాగే విలువైన వస్తువులు పోగొట్టుకున్నప్పుడు సులభంగా పట్టు కోవచ్చునని తెలిపారు. కోడ్ ఉండటం వల్ల డ్రైవర్లు క్రమశిక్షణ మరియు బాధ్యతతో ఆటోలు నడుపుతారని చెప్పారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఆటో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించిన, దురుసుగా మాట్లాడిన, మరేయితర సమస్యలు ఎదుర్కొన్న ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్ట్స రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందవేయడంతో వెంటనే స్పందించి వాహనం లైవ్ లొకేషన్ కి చేరుకుంటారని అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు అని పరిమితిని మించి ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటాం అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరం అని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడితే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు ఆర్ టి ఓ శ్రీనివాస్, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ,కోరుట్ల సీ.ఐ సురేష్ బాబు,ఎస్.ఐ లు శ్రీకాంత్,శ్యామ్ రాజ్ , నవీన్, రాంచంద్రం పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు,ఓనర్స్ పాల్గొన్నారు.

## మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### - సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరరావు

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 8 (ప్రజాకలం) (మహ్మద్ అజీమ్) :అన్ని రంగాల్లో రాణించేందుకు మహిళలు వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు అన్నారు. జ్ఞానోదయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని లీగర్ లీటరసి క్యాంప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశ న్యాయస్థానం మహిళలకు ఉద్యోగులలో రాజకీయాలలో అన్ని రంగాలలో రిజర్వేషన్ ఇచ్చిందని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలకు మన భారత దేశంలో ప్రాధాన్యత ఇస్తారని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. వివిధ రంగాల ఉద్యోగాలలో ముందుగా పురుషులకంటే మహిళలు ఉద్యోగం సాధించి మంచి గుర్తింపు పొందుతున్నారని వారికి మరిన్ని ఉపయోగ ప్రభుత్వ పథకాల ద్వారా వారికి ప్రోత్సాహక వ్యాపారాలు ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. మహిళలు మంచి లబ్ధి పొందుతున్నారని ఏ న్యాయ సలహా కావాలన్నా , సమస్యలు ఉన్నా తెలుపాలని,




పరిష్కరిస్తామన్నారు. అనంతరంకళాశాల కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జ్ డి నాగేశ్వరరావు సామాన్య గృహిణిగా ఉన్న సాధారణ మహిళ చిరు పట్ట గొలుసుల తయారు చేసే వ్యాపారము ప్రారంభించి ఉన్నత వ్యాపార స్థానం చేరిన గృహిణి ని సీనియర్ మహిళ అడ్వకేట్లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, టి వేణుగోపాల్, మగ్గిడి నరసయ్య,కోటగిరి వెంకటస్వామి, ప్రిన్సిపాల్ సంతోశ్,తెడ్డు సురక్ష, దయ రాజారామ్, తుల రాజేందర్, ఓజ్జల శ్రీనివాస్, గడ్డం శంకర్ రెడ్డి, అలల శంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వరుడు ఆత్మహత్య



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి8 (ప్రజాకలం) (రమహ్మద్ అజీమ్) : మండలం రామచంద్రంపేట గ్రామానికి చెందిన లక్కినపల్లి కిరణ్ (37) తన గ్రామానికి చెందిన యువతితో వివాహం నిశ్చయమై రేపు పెళ్లి ఉండగా తనకు గల అనారోగ్య సమస్యల కారణంగా పెళ్లి తర్వాత గొడవలు జరిగి సమస్యలు వస్తాయేమోనని పెళ్లి ఇష్టం లేక శుక్రవారం రాత్రి తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు చున్నీతో తనకు తానుగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు మృతుని తల్లి లక్కినపల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు మెట్ పల్లి పోలీస్ వారు పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మార్కెట్ యార్డ్ మహిళ కార్మికులకు సన్మానం



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 8 (ప్రజాకలం) (మహ్మద్ అజీమ్) :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మెట్ పల్లి కార్యాలయలో యార్డులో పని చేసే చాటా మహిళ కార్మికులను మార్కెట్ కమిటి అధ్యక్షులు కూన గోవర్ధన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాలక వర్గ సభ్యులు అందె భావితా రాణి కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యుల గోరుమంతుల ప్రవీణ్, సంగు గంగాధర్, మహిళా కార్మికులు, కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి చేయూత

### - శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్

మంగపేట మార్చి 08 (ప్రజా కలం ప్రతినిధి) మంగపేట మండలం చెరుపెల్లి (కొత్తపేట) గ్రామానికి చెందిన గుండారపు శివకుమార్ అనే యువకుడు ఇటీవల రోడ్డు పై కారు కు డికొని ప్రమాదానికి గుర్రై మృతి చెందడం జరిగింది శివకుమార్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం వల్ల ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతుందని తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడునూతుల ఈశ్వర్ చంద్ శర్మ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నిత్య అవసర సరుకులు కొంత ఆర్థిక సహాయం ట్రస్ట్ సభ్యులు సాంబయ్య గౌరీ శంకర్ ద్వారా అందా చేశారు.



# సౌత్‌లో డీలిమిటేషన్ రగడ

తమిళనాడు రాజకీయం రగిలిపోతోంది. నివురుగప్పిన నిప్పులా ఆ సెగ ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది తమిళనాడులో. కాని, ఆ నిప్పును మరోసారి రగల్చడంలో సక్సెస్ అయ్యారు సీఎం స్టాలిన్. హిందీ భాషకు నియోజకవర్గాల పునర్విభజన అనే అంశాన్ని ముడిపెట్టి ఓ ఉద్యమంగా మారుస్తున్నారు. సీఎం స్టాలిన్.. ఓ పక్కా వ్యూహంతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడ ఇది. తమిళనాడులో ఎంపీ సీట్లు తగ్గిపోతున్నాయ్, అదే జరిగితే తమిళ అస్తిత్వానికే దెబ్బ అని అరవ సెంటిమెంట్‌ను గట్టిగానే జనాల్లోకి తీసుకెళ్తున్నారు... సీఎం స్టాలిన్ ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుపునివ్వగానే ప్రధాన ప్రతిక్షం అయిన అన్నా డీఎంకే కూడా కదిలి వచ్చింది. డీఎంకే, అన్నాడీఎంకే మధ్య ఎంతటి రాజకీయ వైరం ఉంటుందో దశాబ్దాలుగా చూస్తునే ఉన్నాం. అలాంటిది.. ఒకే వేదిక మీదకు వచ్చాయ్ ఆ పార్టీలు. పైగా.. కొత్తగా పార్టీ పెట్టిన హీరో విజయ్ కూడా.. తన పార్టీ ప్రతినిధిని ఆ సమావేశానికి పంపించారు. పార్టీ పెట్టినప్పటి నుంచి సీఎం స్టాలిన్ లక్ష్యంగా, డీఎంకేను ఓడించడమే టార్గెట్‌గా విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తూనే ఉన్నారు హీరో విజయ్. స్టాలిన్‌ను విమర్శించడానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోవడం లేదు. అలాంటిది.. ముఖ్యమంత్రి ఆహ్వానం పంపడం ఆలస్యం.. టీవీకే పార్టీ కూడా ఆ సమావేశానికి హాజరైంది. ఈ విషయంలో సీఎం స్టాలిన్ సాధించింది మామూలు సక్సెస్ కాదు. ఎవరూ ఊహించని విజయం. నిజానికి, ఈ విజయాన్ని స్టాలిన్ ఖాతాలో వేయడానికి కూడా లేదు. ఎందుకంటే.. తమిళ సెంటిమెంట్‌కు ఉన్న బలం అలాంటిది. ఏదైనా ఒక అంశం ఉద్యమ రూపం దాల్చితే.. దానికి మద్దతిస్తూ అన్ని పార్టీలూ కలిసి వస్తాయి. ఆమధ్య జల్లికట్టును నిషేధించాలన్నప్పుడు కూడా.. పార్టీలన్నీ తమ వైరాన్ని పక్కనపెట్టి మరీ కలిసి నడిచాయి. సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా సరే.. పార్లమెంట్ ద్వారా ఆర్డినెన్స్ తెచ్చుకునే దాకా పోరాటాలు చేశాయి అక్కడి పార్టీలు. అది కూడా.. అందరూ కలిసికట్టుగా పోరాడారు. హిందీ భాష విషయంలో తమిళులంతా ఏకతాటిపైకి వచ్చారు. ముగ్గులతో హిందీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. హిందీలో రాసి ఉన్న బోర్డులను తీసేస్తున్నారు. తమిళంపై బీజేపీకి ప్రేమ ఉంటే.. సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసుల నుంచి హిందీని తొలగించాలని ఛాలెంజ్ చేశారు. సో, తమిళులకు, తమిళ భాషకు, తమిళ సంస్కృతికి, తమిళనాడుకు అన్యాయం జరుగుతోందని ఏమాత్రం అనిపించినా సరే.. పెద్ద ఉద్యమాలకు సిద్ధమైపోతారు. ఇప్పుడు కూడా అలాంటి ఉద్యమమే ఊపిరిపోసుకుంటోందా అని అనిపిస్తోంది తమిళ రాజకీయాలు చూస్తే. వారం రోజుల క్రితం తమిళనాడు క్యాబినెట్ సమావేశం ముగిసిన వెంటనే.. మీడియాతో మాట్లాడారు సీఎం స్టాలిన్. ఆ ప్రెస్‌మీట్‌లో నియోజకవర్గాల పునర్విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను తగ్గించి ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే కుట్ర జరుగుతోందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఒక్క తమిళనాడులో మాత్రమే ఎక్కువ లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 39 ఎంపీ స్థానాలు 31కి తగ్గొచ్చనేది సీఎం స్టాలిన్ చెబుతున్న లెక్క. అందుకే, నాగపట్నంలో డీఎంకే నేత ఇంట పెళ్లికి వెళ్లిన స్టాలిన్.. ఆలస్యం చేయకుండా పిల్లల్ని కనండి, వాళ్లకు తమిళ పేర్లు పెట్టండి అని ఆశీర్వదించి వచ్చారు. తమిళనాడులో వందకు పైగా రాజకీయ పార్టీలు ఉంటే.. అందులో యాక్టివ్‌గా ఉన్నవి 64 పార్టీలు. అందులో 56 పార్టీలు హాజరయ్యాయి. 64కి 56 పార్టీలు హాజరయ్యాయంటే.. వాళ్ల మధ్య ఏ స్థాయిలో ఐక్యత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మక్కల్ నీరుమయం అధ్యక్షుడు కమలహాసన్ కూడా సమావేశానికి వచ్చారు. పునర్విభజనలో 8 నియోజకవర్గాలకు కోతపెట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం స్టాలిన్ మాట్లాడారు. ఇక.. హీరో విజయ్ అయితే పెద్ద స్టేట్‌మెంటే రిలీజ్ చేశారు. రాబోయే జనగణన ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మరీ ముఖ్యంగా.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరిగినా.. ఏమాత్రం సహించేది లేదని క్లియర్ అల్టిమేటం ఇచ్చారు. కేంద్రం మాటకు కట్టుబడి.. 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రించిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఒకవేళ కాదూకూడదని కొత్త జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేస్తే మాత్రం.. అన్ని పార్టీలతో కలిసి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు. అఖిలపక్ష సమావేశంలో కొన్ని కీలక తీర్మానాలు చేశారు. ఒకటి.. 1971 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరగాలి. అలా జరిపే డీలిమిటేషన్ 30 ఏళ్ల పాటు అమల్లో ఉండాలి. రెండు.. తమిళనాడు ఎంపీలు, అఖిలపక్షంలోని పార్టీల ప్రతినిధులతో ఓ కమిటీ వేయాలి. మూడు.. దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని, ఆ పార్టీలతో కలిసి కేంద్రంపై పోరాటం చేయాలి. నాలుగు.. నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. ఐదు.. పునర్విభజన జరగడం లేదని ప్రధాని మోదీ నుంచే ప్రకటన వచ్చేలా పోరాడాలి. ఇవీ.. అఖిలపక్ష సమావేశంలో చేసిన తీర్మానాలు.. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించి, పార్టీల అధినేతలు, ముఖ్యనేతలతో చర్చిస్తారు. నియోజకవర్గాల పునర్విభజనతో తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని అందరితో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారు. ఇక తెలంగాణలో.. బీఆర్ఎస్ పార్టీ కేంద్రంపై పోరాడుతోంది. కానీ, ఈ విషయంలో స్టాలిన్ నాయకత్వాన్ని అంగీకరిస్తుందా అన్నదే ప్రశ్న. సీఎం రేవంత్‌రెడ్డి అధిష్టానం నిర్ణయాన్ని బట్టే నడుచుకుంటారు. కర్నాటక కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇంచుమించు ఇంతే. అక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీ జేడీఎస్ కూడా ఎన్డీయే పక్షమే. సో, కర్నాటక నుంచి ఎలాంటి సపోర్ట్ వస్తుందో ఇప్పుడే చెప్పలేం. ఇకపోతే.. కేరళ. నియోజకవర్గాల పునర్విభజనతో కేరళలో ఒక్క సీటు కూడా పెరగదు అనే విశ్లేషణలు ఉన్నాయి. అంతమాత్రాన.. సీఎం స్టాలిన్ నాయకత్వంలో అక్కడి పార్టీలు నడుస్తాయా అనేది చూడాలి. ఇప్పటికే, ఎన్డీయేకి వ్యతిరేకంగా ఇండీ కూటమి ఉంది. ఇప్పుడు.. దక్షిణాదిన అలాంటి కూటమిని అంగీకరిస్తారా అనేది పెద్ద ప్రశ్న. కేంద్రమంత్రి అమిత్‌షా ఓ భరోసా కూడా ఇచ్చారు. సీఎం స్టాలిన్ చెబుతున్నట్టు తమిళనాడులో ఒక్క ఎంపీ సీటు కూడా తగ్గబోదని హామీ ఇచ్చారు. అయినా సరే.. సీట్లు తగ్గుతున్నాయంటూ అఖిలపక్షం పెట్టారు సీఎం లెక్కన యూపీ అండ్ బిహార్ రాష్ట్రాల్లోనే 222 సీట్లు ఉంటే.. దక్షిణాదిలో ఉండే అన్ని ఐదు రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లే ఉంటాయనేది ఓ లెక్క. రేపొద్దున సరిగ్గా ఇదే జరగబోతోందంటున్నారు సీఎం స్టాలిన్. ఈ ప్రాతిపదకనే తమిళనాడులో 8 ఎంపీ సీట్లు తగ్గుతాయంటున్నారు. అయితే.. డీలిమిటేషన్‌కు మరో ప్రతిపాదన కూడా ఉంది. మొత్తం లోక్‌సభ సీట్లను 888కి పెంచుతారనేది బయట వినిపిస్తున్న టాక్. దాని ప్రకారం.. తాజాగా లెక్కించే జనాభాను 888తో భాగించి, అలా వచ్చిన సంఖ్యను ఒక లోక్‌సభ స్థానానికి కావాల్సిన సగటు జనాభాగా లెక్కిస్తారు. ఆ సంఖ్యతో ఒక రాష్ట్ర మొత్తం జనాభాను భాగించి లోక్‌సభ స్థానాల సంఖ్యను నిర్ధారిస్తారు. సో, ఈ ప్రాతిపదికన ఎంపీ సీట్లు పెరగొచ్చు, లేదా తగ్గొచ్చు. బీజేపీ వాదన కూడా ఇదే. తాజా జనాభా లెక్కల ప్రకారం.. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరుగుతాయని అంటున్నారు. బీజేపీ వర్షన్ ప్రకారం.. సీట్లు పెరుగుతాయన్నది నిజమే. కాని, ఇదే సమయంలో ఉత్తరాదికి ఎన్ని సీట్లు పెరుగుతున్నాయో చెప్పడం లేదు. ఎందుకంటే.. ఉత్తరాదికి పెరిగే సీట్లతో పోల్చితే దక్షిణాదిన పెరిగే సీట్ల శాతం చాలాచాలా తక్కువ. ఓవరాల్‌గా.. డీలిమిటేషన్‌పై దక్షిణాదిన పెద్ద చర్చే జరుగుతోంది. కాకపోతే.. ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రం కూడా దీనిపై సీరియస్‌గా పోరాడాలని అనుకోవడం లేదు. కారణం.. చాలా సింపుల్. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ ఎన్నికలకు ఒక అంశం కావాలి. అందుకే, హిందీని, డీలిమిటేషన్‌ను ఎన్నికల అస్త్రంగా తీసుకుందని మిగిలిన రాష్ట్రాలు, పార్టీలు భావించి ఉండొచ్చు. బహుశా.. తమ పార్టీని ఓడించడానికి మిగిలిన పార్టీలకు బీజేపీ బ్యాక్‌ఎండ్ సపోర్ట్ చేస్తోందనే అంచనాలో ఉందేమో.. హిందీ, డీలిమిటేషన్ ఇష్యూలపై చాలా సీరియస్‌గా వెళ్తోంది డీఎంకే. అటు.. తమిళనాట ఎన్నికలు బీజేపీకి కూడా ముఖ్యమే కాబట్టి.. సెంటిమెంట్‌కు భంగం కలగకుండా ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

## అంతిమయాత్రలో పాల్గొన్న జువ్వాడి కృష్ణా రావు

ఇబ్రహీంపట్నం మార్చ్ 8 (ప్రజా కలం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూదిగామ గంగాధర్ మాతృమూర్తి ఈరోజు మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గంగాధర్ స్వగ్రామం మండలంలోని కోమటి కొండాపూర్ లో మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు



కృష్ణారావు వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు వైస్ చైర్మన్ వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ సర్పంచ్లు జలేష్ మాజీ ఎంపీపీ టీసీలు తదితరులు పాల్గొన్నారు



## జడ్పీహెచ్ఎస్ రాజుపేట విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



మంగపేట మార్చి 08 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధి కృషి కోసం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట పాఠశాలను నియమించడం జరిగింది ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల నుండి 240 మంది విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బయ్యారంలో ఉన్న భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బిపిటిస్) ని సందర్శించి విద్యార్థుల్లో ఎంతో టెక్నిక్ నూతన టెక్నాలజీ పవర్ ప్రొడక్షన్ రాష్ట్ర సాంకేతిక రంగాల్లో పూర్తిగా తెలుసుకొని ఆనందింప చేశారు. అదేవిధంగా కిన్నెరసాని సందర్శించి జింకలను తర్వాత బోటింగ్ విద్యార్థుల చేత చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాచలంలోని భద్రాద్రి రామయ్య దేవస్థానం దర్శనం చేసుకొని పర్ణశాలకు వెళ్లి తిరిగి గమ్యస్థానమైన పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేటకు చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు రాబోవు కాలంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాస్త్రం పరంగా చాలా కొత్త కొత్త విషయాలను నేర్చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఎర్రం సుమతి ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ పాఠశాల ఉపాధ్యాయులు దాట్ల పద్మ, అల్లం శ్రీనివాస్, చీపు రామారావు గుండారపు శ్రీనివాస్, భూక్య మహాదేవి కొత్తపెల్లి పోషన్న, గడ్డం శ్రీనివాస్ కారం గణేష్, శనిగరపు జమున పాయం వీరనారాయణ, వజ్జా సుజాత రాస మల్ల సురేందర్, కర్రీ సంపూర్ణమ్మ, సత్యవతి సుశీల తులసి పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకేయాలి

- రుద్రంగి ఎస్ఐ సిరిసిల్ల అశోక్



రుద్రంగి, మార్చి 08, ( ప్రజాకలం ప్రతినిధి)మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకు వేయాలని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల పోలీస్ స్టేషన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భముగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ అమల ను ఎస్ఐ అశోక్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. భయాందోళనలకు తావు లేకుండా స్వేచ్ఛగా కలలను సాకారం చేసుకున్నపుడే మహిళలకు నిజమైన సాధికారత లభించనట్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మజీద్, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి కార్యాచరణ పనులు వేగవంతం

- ఎన్పీడీసీఎల్ ఎస్ఈ షాలియా నాయక్



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 8(ప్రజాకలం) (మహ్మద్ అజీమ్) :జిల్లాలో వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన విద్యుత్ పనులు వేగవంతం చేశామని ఏప్రిల్ నెలాఖరు వరకు వివిధ మండలాల్లో, పట్టణాల్లో నిర్దేశించుకున్న పనులు పూర్తిచేసి లక్ష్యాలు సాధిస్తామని జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలియా నాయక్ పేర్కొన్నారు. గత రాత్రి మెట్టుపల్లి రూరల్ సెక్షన్ పరిధిలో ఆత్మకూరు, మెట్ల చిట్టాపూర్ సబ్‌స్టేషన్లలో అదనపు వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ లు ప్రారంభించారు. తద్వారా సుమారు 1000 మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలమని పేర్కొన్నారు. గతంలో ఒకే బ్రేకప్ పై రెండు లేక అంతకంటే ఎక్కువ ఫీడర్లు ఉండడం వలన విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయాలు జరిగేవి. కానీ ప్రస్తుతం అన్ని సబ్ స్టేషన్లలో ప్రతి ఫీడర్ కు ఒక ప్రత్యేక బ్రేకర్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రైతులు తమ పంప్ సెట్ లకు విధిగా కెపాసిటర్లు బిగించుకోవాలని డీఈ గంగారం సూచించారు. మరియు వేసవి డిమాండ్ రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా, వెల్లుల్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఒకే రోజు మూడు 100కెవిఎ ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించి, గ్రామంలో లో ఓల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈలు గంగారం, రవీందర్, ఏడీఈ మనోహర్, ఏఈ అజయ్, సిబ్బంది, వీడీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డు అందుకున్న అంజన శ్రీ




రాయికల్ మార్చి 08 (ప్రజా కలం ప్రతినిధి)

పట్టణంలో చెందిన బొమ్మ కంటి అంజనశ్రీ అంతరాష్ట్రియా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం ఉషారాణి దంపతులచే అలాగే కళాశ్రీ ఆర్ట్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డులు శుక్రవారం రోజున జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి అంజన శ్రీని మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డుతో ఘనంగా సన్మానించారు.

## గ్రీన్వుడ్ హైస్కూల్లో మహిళా దినోత్సవ కార్యక్రమం



రాయికల్ మార్చి 08 (ప్రజా కలం ప్రతినిధి)

మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్వుడ్ పాఠశాలలో శనివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలకు వ్యాస రచన పోటీలు మరియు ప్రసంగం పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయికల్ మండల ఎంపిఓ సుష్మ, మాజీ జెడ్పిటిసి జాదవ్ అశ్విని,ఎపిఓ దివ్య హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ నేటి సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు పూర్తి సాధికారత సాధించాలని, భారతదేశంలోని ఎంతో మంది మహిళలు ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, చాకలి ఐలమ్మ, కల్పనా చావ్లా, కిరణ్ బేడీ, సైనా నెహ్వాల్ వంటి వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకోవాలని దానికోసం బాలికలందరూ ఒక రోల్ మోడల్ మహిళను ఎంపిక చేసుకొని దానికి తగ్గ కృషి చేయాలని కోరుకున్నారు.. అన్ని రంగాల్లో రాణించినప్పుడు మహిళలు పూర్తి సాధికారత సాధించగలుగుతారని చెప్పారు. మారుతున్న పరిస్థితి దృష్ట్యా సమాజంలో మహిళలు ఎంతో శక్తివంతంగా తయారయ్యారని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చైతన్యవంతంగా మారాలని, ఒక ప్రత్యేకమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి తగిన విధంగా కార్యాచరణ రూపకల్పన చేసుకుని ముందు సాగాలని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, ఆడది అంటే అభల కాదు సభల అని నిరూపించాలని తెలిపారు. వీరితోపాటు పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి, డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, యజ్ఞశ్రీ, అనిత ప్రిన్సిపాల్ రాజేష్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని లు పిల్లలు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ చేయుత..

ఇబ్రహీంపట్నం మార్చి 8 (ప్రజా కలం ప్రతినిధి )



మండలంలోని వర్షకొండ గ్రామానికి చెందిన మెండే చిన్న ముత్తన్న అదేవిధంగా అదే గ్రామానికి చెందిన సమ్మెట శేఖర్, కోరుట్ల మండలం యేకిన్ పూర్ గ్రామానికి చెందిన బద్ది భగవాన్ మరణించగా వారి కుటుంబాలను ఈ రోజు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు పరామర్శించారు. అంతేకాకుండా వారి కుటుంబాలకు కావలసిన నిత్యవసర వస్తువులను మరియు 25 కేజీల బియ్యమును పంపిణీ చేయడం జరిగింది.

## శ్రీలిటిల్ జీనియస్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు..

గోదావరిఖని, మార్చి 07: (ప్రజా కలం ప్రతినిధి)

శ్రీలిటిల్ జీనియస్ ప్లే స్కూల్ లో సైన్స్ ఫెయిర్, ఫుడ్ ఫెస్టివల్, ఉమెన్స్ డే వేడుకలు గోదావరిఖని అడ్డగుండపల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శ్రీ లిటిల్ జీనియస్ ప్లే స్కూల్లో చదువుతున్న విద్యార్థులు సైన్స్ ఫెయిర్, ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని. విద్యార్థుల మాతృమూర్తులకు పాఠశాల నిర్వాహకులు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్లే స్కూల్ కరస్పాండెంట్ ఆర్, తిరుపతి, ప్రిన్సిపల్ ఆర్. నిర్మల దేవి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు.. పిల్లలకు చిన్న వయస్సు నుండే నేర్చుకున్నపుడే ఉన్నత స్థాయికి వెళ్లగలుగుతారని సైన్స్ ఫెయిర్ పిల్లల మేధ శక్తికి ఇంతగానో దోహత పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట

- మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం - పెద్దపల్లిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో పనిచేసే మహిళా పారిశుద్ధ్య కార్మికులతో కేక్ కట్ చేయించి,వారికి శాలువాలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, ఇందిర మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పలు పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇవ్వడం,మహిళా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయడం,1000 యూనిట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు,మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ బూతగడ్డ సంపత్,శ్రీమాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,భీమోజు సురేందర్,బొంకురి నర్సయ్య,కాల్వ శ్రీరాంపూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రావణ్,సురేందర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
ఆదివారం, మార్చి 9, 2025
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి



## ఎన్టీపీసీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



గోదావరిఖని, మార్చి 08: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం ఎన్టీపీసీ ఈడిసి మిలీనియం హాల్‌లో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలు కేకు కటింగ్ చేసి వేడుకలు నిర్వహించారు.డాక్టర్ అర్చన జామ్వాల్ ఒక మహిళా సాధికారతపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ డి (అర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత నేరుగా మహిళా శ్రామిక శక్తి యొక్క అంకితభావం కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీలు (ఈ ఈ టి ) సహా ఏ న్టీపీసీ (అర్ అండ్ టి )లో మొత్తం 51 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్య హాజరైన వారిలో ఎ.కె. త్రిపాఠి, జి.ఎం (ఓఅండ్ ఎం) రామగుండం, ఎ.ఆర్. దాష్, జి.ఎం (ఓఅండ్ ఎం) తెలంగాణ, హెచ్.ఓ.హెచ్.ఆర్, సీనియర్ హెచ్.ఆర్ అధికారులు తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు

**- జిల్లా న్యాయసేవల సంస్థ కార్యదర్శి కె.స్వప్నారాణి**
**- గాయత్రి కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**



పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా న్యాయసేవల సంస్థ కార్యదర్శి కె.స్వప్నా రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వప్నారాణి మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని,ఐఏఎస్,ఐపీఎస్,డాక్టర్లు,న్యాయవాదులు,ఇంజనీర్లు,ఉపాధ్యాయులు,సాఫ్ట్‌వేర్,సైన్యం,వ్యాపార,రాజకీయ రంగాలలో తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. అలాగే,కార్యాలయాల్లో మహిళలపై వేధింపులు,సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న అన్యాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రతి రంగంలో మహిళలు ముందుండాలని ఆమె ఆకాంక్షించారు. గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీదేవి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని,భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథి స్వప్నారాణి, రజనీదేవి,కళాశాల మహిళా అధ్యాపకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,ప్రిన్సిపల్ జె.రవీందర్,అధ్యాపకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు..



గోదావరిఖని, మార్చి 08: (ప్రజా కలం ప్రతినిధి)
ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి క్లబ్ అధ్యక్షులు నార్ల ప్రసాద్, సెక్రటరీ మామిడిపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మహిళ పారిశుద్ధ్య కార్మికులకు, మహిళలకు స్ఫూర్తి క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి చిరుకానుకలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యత్ర నార్యస్తు పూజ్యంతే.. రమంతే తత్ర దేవతా: భారతీయ ధర్మం ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారు అని, పురుషుడి జీవితంలో అడుగడుగున మహిళ మహారాణి, అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా, బిడ్డగా, వివిధ పాత్రల్లో మగాడికి విలువను, విలువలు నేర్పేది స్త్రీయే అని, వారిని గౌరవించుకోవడం మన వీధి. కాపాడుకోవడం మన బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోదాటి ప్రవీణ్, గుంత వినోద్, జయప్రకాష్ చౌడా, చాగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు..


## ప్రయాగ్ రాజ్ యాత్రికునికి సన్మానం



(రాయికల్ మార్చి 08 ప్రజా కలం ప్రతినిధి) రాయికల్ నుంచి ప్రయాగ్ రాజ్ కు సుమారు రెండు వేల కిలోమీటర్లు ద్విచక్ర వాహనం పై వెళ్లి వచ్చిన ఉపాధ్యాయులు తాటిపాముల రమేష్ ను టీచర్ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి శనివారం సన్మానించారు.రెండున్నార రోజుల్లో వెళ్ళిరావడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నావేని మల్లారెడ్డి, ఉట్నూరి మహేష్, వీరబత్తిని రాజగోపాల్, గుర్రం శ్రీనివాస్,రాయికల్ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య,లు పాల్గొన్నారు

## హనుమాన్ దేవాలయానికి విరాళం

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 8 (ప్రజాకలం) (మహ్మద్ అజీమ్) : పట్టణంలోని కాశీబాగ్ దేవాలయానికి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది రాంపెల్లి జగన్ రూ. 10,116ల విరాళం ఇచ్చి శాశ్వత సభ్యత్వం పొందారు. కాశీబాగ్ హనుమాన్ అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు చెట్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు దొంతుల లక్ష్మణ్, కార్యదర్శి మంచిస్టర్ నర్సయ్య, మైలారపు లింబాద్రి, గురుస్వామి మోహన్ స్వామి, పసునూరి శ్రీనివాస్, వడ్డేపల్లి శివకుమార్, వడ్డేపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

**- రచ్చపల్లి సబ్ స్టేషన్లో నూతన బ్రేకర్ ను ప్రారంభించిన పెద్దపల్లి డీఈ తిరుపతి**



పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి సబ్ స్టేషన్‌లో కొత్త 33/11కేవీ బ్రేకర్ ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగదారులకు అంతరాయం కల్గకుండా చర్యలు చేపట్టినట్లు పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ తిరుపతి పేర్కొన్నారు. గతంలో రచ్చపల్లి గ్రామం వ్యవసాయ బావులు,పరిసర ప్రాంత గ్రామాలన్నింటికీ ఒకే బ్రేకర్ ఉండేదని,దీనివలన ఏదైనా విద్యుత్ సమస్య తలెత్తినప్పుడు మొత్తం ఫీడర్ లైన్‌ను నిలిపివేయడంతో వినియోగదారులకు అసౌకర్యం కలిగేదన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి ఏర్పాటు చేసిన 33/11కేవీ బ్రేకర్ ను శనివారం ప్రారంభించినట్లు డివిజనల్ ఇంజనీర్ తిరుపతి తెలిపారు. కొత్త 33/11కేవీ బ్రేకర్ ఏర్పాటుతో రచ్చపల్లి సబ్ స్టేషన్ ప్రధాన కార్యాలయం,వ్యవసాయ బావులు వేరు చేయబడినట్లు తెలిపారు. ప్రస్తుతం ఏ ఫీడర్‌లో సమస్య వస్తే,ఆ ఫీడర్‌లో మాత్రమే నిలిపివేసి పనిచేయవచ్చని,మిగిలిన వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కల్గకుండా మెరుగైన,నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేడమే తమ లక్ష్యమని డీఈ తిరుపతి తెలిపారు. వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తితే సంబంధిత ఏఈ ని గాని,లేదా 1912 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు. వినియోగదారులు కూడా విద్యుత్ బకాయిలను సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ విజయగోపాల్ సింగ్,ఏఈ మహిపాల్ రెడ్డి తోపాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయం..

**- స్త్రీ లేకపోతే సృష్టి లేదు, ప్రతి స్త్రీ ని గౌరవించాలి**
**- అడ్మిన్ డీసీపీ సి. రాజు - పోలీస్ కమీషనరేట్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



గోదావరిఖని, మార్చి 08: (ప్రజా కలం ప్రతినిధి)
స్త్రీ లేకపోతే సృష్టి లేదు.. ప్రతి స్త్రీ ని గౌరవించాలి అని అడ్మిన్ డీసీపీ సి. రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా అధికారులు, సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడ్మిన్ మాట్లాడుతూ.. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, కమీషనరేట్ పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అడ్మిన్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, సంపత్ ఆర్ ఎస్ఐ లు ప్రవీణ్, వెంకట్, వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్స్, హోం గార్డ్స్ పాల్గొన్నారు.


## రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం

**-సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాదవ రావు**



పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకైన రైతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంభిస్తూ యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని సంబంధిత సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాదవ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు భారీ సంఖ్యలో వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లు ఉన్నాయని,కొత్తగా 2024 సంవత్సరం నుండి 2025 ఫిబ్రవరి వరకు గణనీయమైన సంఖ్యలో కనెక్షన్లు మంజూరు చేశామని వివరించారు. 2023 సంవత్సరంతో పోల్చుకుంటే దాదాపు అధిక శాతం వృద్ధిని నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరుకు తీసుకోవాల్సిన అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ త్వరితగతిన కనెక్షన్లు విడుదల చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సరిపడా మెటీరియల్ పోల్ లు, కండక్టర్లు,ట్రాన్స్ఫార్మర్లు సిద్ధం చేసుకున్నామని,పంట కోతలు కాగానే ఏప్రిల్,మే,జూన్ నెలల్లో వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేస్తామని తెలిపారు. రైతుల పట్ల నిబద్ధతతో వారి శ్రేయస్సు కోరుకుంటూ వారికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అధిక ప్రాధాన్యత ఇస్తూ మంజూరు విషయంలో పెద్దపీట వేస్తున్నామని,ఈ సందర్భంగా వివరించారు. వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ మొత్తం ఆన్లైన్ ద్వారా చేపట్టడం జరిగిందని, డిపార్ట్మెంట్ పరంగా దరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉన్నది,ఎవరి దగ్గర పెండింగ్ ఉన్నది,దానికి గల కారణాలను అధికారులు సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ ఆన్లైన్ లో చూసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. తద్వారా మంజూరులో ఆలస్యం లేకుండా వేగంగా,పారదర్శకంగా మంజూరు చేస్తున్నామని అన్నారు. అలాగే %జు-చ్‌శీతీవం% విధానం ప్రవేశపెట్టడం ద్వారా కావాల్సిన మెటీరియల్ను ఆన్లైన్ ద్వారా రిజర్వ్ చేసుకొని మెటీరియల్ను కావాల్సిన సమయంలో తీసుకొని పనులు ప్రారంభించడం వలన వెంటనే మంజూరుకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పేపర్ పని లేకుండా ఆన్లైన్ ద్వారా మెటీరియల్ తీసుకునే సౌలభ్యం విద్యుత్ శాఖకు,రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. ఈ పద్ధతి వలన క్షేత్రస్థాయిలో పనిచేసే విద్యుత్ అధికారులకు ఎంతగానో సమయం ఆదా అవుతుందని వివరించారు. రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని వెనువెంటనే మంజూరు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాదవ రావు అ ప్రకటనలో పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



సుల్తానాబాద్,మార్చి08:(ప్రజాకలం ప్రతినిధి)సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఆశా వర్కర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఆశ వర్కర్లు ప్రతిరోజు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ అణగారిన వర్గాల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా పనిచేస్తూ చక్కని ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో అహర్నిశలు కృషి చేస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులతో కలిసి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశ వర్కర్లు మాట్లాడుతూ తమను గుర్తించి సన్మానించినందుకు సంతోషంతో లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ జూలూరి అశోక్,కార్యదర్శి పిట్టల వెంకటేశం,కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి,ఆడెపు సదానందం,తూర్పాటి భార్గవ్ కృష్ణ,సామాజిక ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జాకబ్ విగ్రహ ఆవిష్కరణ..

**- ఇప్టా జాతీయ నాయకులు కవ్వంపల్లి స్వామి**



గోదావరిఖని, మార్చి 08: (ప్రజా కలం ప్రతినిధి)
ప్రజా కళాకారుడు, సిపిఐ నాయకుడు అమరజీవి కామ్రేడ్ జాకబ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈ నెల 9 న ఉదయం 10.30 గంటలకు గోదావరిఖని న్యూ అశోక్ టాకీస్ ముందు జరుగుతుందని, అనంతరం స్మారక సభ భాస్కరరావు భవన్ లో జరుగుతుందని ఇప్టా జాతీయ నాయకులు కవ్వంపల్లి స్వామి శనివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య లతో పాటు వివిధ రాజకీయ, ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరౌతారని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులు, కళాభిమానులు, సిపిఐ ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అధికారుల పర్యవేక్షణ లేకుండానే అక్రమ మట్టి రవాణా..!

**- బిఆర్ఎస్ నాయకుడు కౌశిక్ హరి ఆరోపణ**





పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాంతంలో మట్టి వెలికితీతకు అనుమతులు తీసుకొని పెద్ద ఎత్తున మట్టిని తోడి కోట్ల రూపాయల విలువ చేసే మట్టిని అంతర్గాం మడలం ముర్మూరు వద్ద నిలువ చేసి అక్కడి నుండి మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి ఆరోపించారు. శనివారం ఆ ప్రాంతానికి ఆయన చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం కౌశిక హరి విలేకరులతో మాట్లాడుతూ అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీ డ్రైవర్లను అనుమతులు చూపాల్సిందిగా కోరగా,వారు కలెక్టర్ ఆదేశాల పేరుతో ఒక కాగితాన్ని మాత్రమే చూపించారని,వే బిల్లులు లేదా అధికారిక ఆదేశాలు లేకుండా,ప్రభుత్వ అధికారి పర్యవేక్షణ లేకుండా 1,లక్ష 50వేల మెట్రిక్ టన్నుల మట్టిని మైనింగ్ అధికారులు మరియు కలెక్టర్ అనుమతి లేకుండా తరలిస్తున్నారని కౌశిక్ హరి ఆరోపించారు. ఈ అక్రమ తరలింపు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్న ఆయన ఈ విషయంపై అధికారులు తక్షణమే స్పందించి, తరలిస్తున్న మట్టి పరిమాణం మరియు పూర్తి పరిమితులు,అనుమతులను నిర్ధారించి ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా ప్రజా దనాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ అక్రమ మట్టి తరళింపు పై సోమవారం సంబందిత అధికారులను సంప్రదిస్తామని తెలిపారు.

## మహిళలు లేనిదే మనగడ లేదు

**- మహిళలే సృష్టికి మూలం - మాజీ జెడ్పిటిసి లంక సదయ్య**
**- మల్యాల గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**



కాల్వశ్రీరాంపూర్,మార్చి08:(ప్రజాకలం ప్రతినిధి)మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకేయాలని మహిళలు లేనిదే మనగడ లేదని,మహిళలే సృష్టికి మూలం అని మాజీ జడ్పిటిసి లంక సదయ్య పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్స వన్ని పురస్కరించుకొని మల్యాల గ్రామంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి రమాదేవి,అంగన్వాడి టీచర్ కడారి సుమలత,మహిళా సంఘం సీఎ మామిడి పద్మ,ఆశ వర్కర్ కంది స్వరూప,మహిళా సంఘల అధ్యక్షులు అమరాజు తిరుమల,ఎండీ మధిన,బోడ్డు తులసి లకు మాజీ జెడ్పిటిసితో పాటు పలువురు శాలువాలతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసర్ల మల్లారెడ్డి,బసవత్తుల జ్ఞానేంద్ర చారి,పంజాల సురేష్,ఎరాబటి రవి,కంది రాజబాబు,కాసర్ల రామచంద్ర రెడ్డి,మామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



ములుగు జిల్లా (గోవిందరావుపేట) మార్చి 08 (ప్రజాకలం ప్రతినిధి)
ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం తేదీ(08.03.2025) నాడు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలు. మాతా సావిత్రిబాయి,రమాబాయి లను స్ఫూర్తి గా స్మరించుకుంటూ తండ్రి అంబేద్కర్ కి. కృతజ్ఞతలు తెలియజేస్తూ. మహిళలు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కన్వీనర్ తరుణ్ మహారాజ్ మహిళలు. పురుషులు..తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు హాజరైన ప్రముఖ సంఘ సేవకులు గాదె. మాధవరెడ్డి



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం మార్చి 08: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధరణి ఫౌండేషన్ ఫౌండర్ కనగాల చైతన్య గారి ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం లో ప్రముఖ వైద్యులు - యం.గీత పావని ( ఎండీ . పెడియాట్రిక్ %డ% డి యం నెఫ్రాలజీ )ని కలిసి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు, ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ ప్రముఖులు గాదె మాధవ రెడ్డి పాల్గొని మాధవరెడ్డి మాట్లాడుతూ వైద్య రంగం లో విశేష సేవలు అందిస్తున్న పావని ని అభినందిస్తూ, ఈ కార్యక్రమం నిర్వహించిన కనగాల చైతన్య ని కూడా భవిష్యత్ లో ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధరణి ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి ప్రధాన యాగశాలను పరిశీలించిన స్వామీజీ మరియు కమిటీ సభ్యులు

### - గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక మార్చి 08 అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే అమ్మవారి ఆశ్రమంలో నిర్మిస్తున్న ప్రధాన యాగశాలను, శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ



మరియు కమిటీ సభ్యులు, నక్కా భాస్కరరావు, గాదె మాధవరెడ్డి, గొంగడి వెంకటరామిరెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, ఈ నెల 12 నుంచి 23 వరకు జరిగే శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి యాగం కార్యక్రమాలను, ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలని కమిటీ సభ్యులకు సూచించారు. సుమారుగా 50 మంది వేద పండితులతో ప్రతిరోజు నిర్వహించే యాగ కార్యక్రమాలలో ప్రజలందరూ కూడా దంపతులుగా వచ్చి ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. అంతేకాకుండా వచ్చిన భక్తులకు అన్నదాన వసతి కార్యక్రమం కూడా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు పీతాంబరం రఘునాథచార్యులు , నక్కా భాస్కరరావు ( రిటైర్డ్ డి ఈ పంచాయతీ రాజ్ ) గాదె మాధవరెడ్డి ( పట్టణ సంఘ సేవకుడు ) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు

ప్రజాకలం ప్రతినిధి బూర్గంపహాడ్ మార్చి 08:

స్థానిక సారపాక బ్రిలియంట్ హై స్కూల్ అండ్ కాలేజ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ నంది అవార్డు గ్రహీత డాక్టర్ :బి ఎన్ ఆర్, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి గారు మహిళా



దినోత్సవం ను పురస్కరించుకుని ఉపాధ్యాయులకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి ఉపాధ్యాయులను శాలువా మెమెంటో తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ మహిళలు నేడు అని రంగాల్లో రాణించాలని కోరారు కృషి పట్టుదలతో పనులను సకాలంలో పూర్తి చేయగల సత్తా కలవారు, నేటి బాలికలు చైతన్యంతో ఆలోచించి చదువుకుంటే భవిష్యత్తులో మహిళాభ్యున్నతి సాధ్యమన్నారు. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే తన కుటుంబాన్ని బలపరుస్తూ సమాజాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి పాటుపడుతుందని పేర్కొన్నారు మహిళా సాధికారత కై ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల అధ్యాపకులు ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

మార్చ్ 8, పెద్ద శంకరం పేట, ప్రజాకలం ప్రతినిధి : శ్రీ సరస్వతీ శిశు మందిర్ శంకరంపేట పాఠశాల యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అమ్మలాంటి ప్రేమను చూపిస్తూ వారి యొక్క బాధ్యతలు నిర్వహిస్తూ నర్సరీలో బోధిస్తున్నటువంటి శ్రీమతి సునీతకి ఆచార్యులు, విద్యార్థులు సన్మానించడం జరిగినది. మాతృదేవోభవ అన్నట్టుగా మాతృమూర్తులు ఎక్కడైతే గౌరవిస్తారో , పూజించబడతారో ఆ దేశం సకల సంపదలతో శాంతియుతంగా ఉంటుందని ప్రధానాచారి బంజే వీరప్ప విద్యార్థులకు తెలియ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు



## ఆర్జీ వన్ సింగరేణి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

### - స్త్రీ అంటే తల్లి బిడ్డ చెల్లి అక్క భార్య వదిన అత్త పిన్ని
### - అక్షయ పాత్రలా అందరికీ అన్ని అందిస్తున్న స్త్రీ
### - ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి ఎదగాలి
### - శారద బలరాం, అనిత లలిత్ కుమార్

గోదావరిఖని, మార్చి 08: (ప్రజా కలం ప్రతినిధి) అంతర్జాతీయ వుహిళా దినోత్సవమును పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి, రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో శనివారం ఆర్.సి.ఓ.ఎ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శారద బలరాం, ఆర్జీ.1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ.1 సేవా సమితి అధ్యక్షురాలు డి.అనిత లలిత్ లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. స్త్రీ అంటే ఒక తల్లిగా, బిడ్డగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, వదినగా, అత్తగా, పిన్నిగా.. ఇలా రకరకాలుగా పోషించుతూ.. సమన్వయముతో తనదైన శైలిలో సమయంతో పరుగులు తీస్తూ.. అందరికీ కావలసినవి సకాలంలో అందిస్తూ... అక్షయపాత్రలా అందరికీ అన్ని అందిస్తున్న స్త్రీ కి స్త్రీమూర్తులందరికీ వందనం తెలిపారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని, ప్రతి ఒక్క మహిళా కష్ట పడి ఉన్నత స్థానాలను అధిరోహించాలని. ప్రస్తుతం మహిళలు పురుషులకు సమానంగా అన్నీ రంగాలలో రాణిస్తున్నారని అన్నారు, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని,



కలెక్టర్ లు, ఐ.పి.ఎస్, డాక్టర్ లు, లాయర్ లు గా ఎదగాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క మహిళా ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని తదనుగుణంగా కష్ట పడి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. ప్రస్తుతం పోలీస్, బ్యాంక్స్, రైల్వే, గౌవర్నమెంట్ ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలలో చైతన్యం వచ్చిందని మును ముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి స్వామి, సి.ఎం.ఓ.ఐ ప్రెసిడెంట్ బి.మల్లేశం, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పి.ఓ హన్మంతరావు, శ్రావణ్ కుమార్, సేవా సెక్రటరీ శిరీష చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ బీనా సింగ్, సోనాలి భైద్య, లక్ష్మీ శిరీష, కొ-ఆర్డినేటర్లు తిరుపతి, రవి కుమార్, సేవా శిక్షకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం...!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:మార్చి 8(ప్రజాకలం ప్రతినిధి )

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం హర హర మహాదేవ..శంభోశంకర..ఓం నమ:శివాయ అంటూ శివనామస్మరణతో మారుమోగింది.శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయం పై ఆలయ ధర్మకర్త మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణం,భక్తజనం జయజయ ధ్వానాల నడుమ శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు వందల సంఖ్యలో పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు.అంగరంగ వైభవంగా కొనసాగిన శివపార్వతులను పట్టు వస్త్రాలలో అలంకరించారు.ఆలయం ఉన్న ప్రదేశంలో చలువ పందిళ్ళు వేశారు.కళ్యాణ మండపం ఈ పూలతో అలంకరించారు.శివపార్వతులకళ్యాణం చూసేన్నంత సేపు భక్తులు తన్మయత్వంతో పులకరించారు.వివాహానంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయా పార్టీల నాయకులు తదితరులు ముక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లకొండ దేవాలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరయ్య స్వామి,బస్వారాజ్ స్వామి,చంద్రశేఖర్ స్వామి విశ్వేశ్వర్ స్వామి,పూర్ణచ్చందర్ స్వామి, నందం స్వామి,సంతోష్ స్వామి,మహేష్ స్వామి, నాగరాజు స్వామి, గంగాధర్ స్వామి,జగదీశ్ స్వామి,శ్రీశైలం స్వామి, ప్రదీప్ కుమార్ స్వామి, చంద్రమౌళి స్వామి,గ్రామస్తులు,భక్తులు,చుట్టుపక్కల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండాల లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

### "మార్చి 8 హక్కుల పోరాట దినోత్సవంగా జరుపుకుందాం" - ఐద్వా జిల్లా మహిళా ఐ. పద్మావతి

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక మార్చి 08:

అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం గుండాల కాలనీలో శనివారం ఐద్వా మహిళలు, డ్వాక్రా మహిళలు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభ గుండాల కాలనీలో నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఐద్వా జిల్లా మహిళా కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛ, సమానత్వం, స్త్రీ విముక్తి కోసం పోరాడి సాధించ కున్న రోజనీ , ఆనాటి నుండి నేటి వరకు ప్రపంచ మహిళలందరూ హక్కుల దినంగా పాటిస్తున్నటువంటి రోజనీ అన్నారు. అలానే 1887లో మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో బట్టల మిల్లులలోపని చేసే మహిళలు 18 గంటల పని విధానాన్ని తగ్గించాలని, పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వేతనాల పెంపు, మహిళలకు ఓటు హక్కు కావాలని, భారీ ప్రదర్శన నిర్వహించారు. రైస్ మిల్ యాజమాన్యం మహిళలను నిర్బంధించి కాల్పులు జరిపిందని, ఆ కాల్పుల్లో దాదాపు 146 మంది మహిళలు మృతి చెందారని, అయినప్పటికీ పట్టుదలతో సమ్మెను కొనసాగించి 18 గంటలు పని విధానాన్ని వ్యతిరేకించి ఎనిమిది గంటల కొరకు స్త్రీలు పెద్ద సంఖ్యలో పోరాడారని విజయాన్ని అందుకున్నారనీ పద్మ అన్నారు. వేతనాల పెంపు, వసతి సౌకర్యాలు, పిల్లలకు పాలు ఇచ్చే సమయం వంటి డిమాండ్లను ఆనాడు సాధించుకున్నారని అన్నారు. అయినప్పటికీ మహిళపై పెరుగుతున్న హింస గత రెండు మూడు సంవత్సరాల నుంచి చూస్తే దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా, ఇంటా,బయటా హింస బాగా పెరిగిపోయిందని, హింసలో రెండో స్థానంలో భారత దేశమే ఉందని, ఈ రోజు లెక్కల ప్రకారం 22 నిమిషాలకు ఒక మహిళలపై అత్యాచారం, 76 నిమిషాలకు ఒక వరకట్నం హత్య ఇప్పటికీ జరుగుతున్నాయని, ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు ఉద్యోగ అవకాశాలు లేక చాలీ చాలని వేతనాలతో ఇంకా ఆశ, అంగన్వాడి రంగాల్లో మహిళలు పని చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వం శ్రామిక మహిళలతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కార్మికులకు కనిషవేతనం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. మన హక్కుల కోసం, చట్టాల కోసం మహిళలందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతేకాదు ఈనాడు నిత్యవసర వస్తువుల ధరలు గ్యాస్ పెట్రోలు డీజిల్ లాంటివి రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలకు సరైన ఆహారం తినక రక్త హీనతతో బాధపడుతున్నారని, మద్యం షాపులు ఓపెన్ చేసి మద్యానికి రెక్కలొచ్చి బడిగుడి అని తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ మద్యాన్ని అమ్ముతున్నారని ఆమె అన్నారు.33 శాతం మంది ఒంటరి మహిళల్లో మద్యం మహమ్మారికి బలై భర్తను





పోగొట్టుకున్న వాళ్ళు ఇప్పటికే మన రాష్ట్రం ఉన్నారన్నారు. వారి సంఖ్య రోజుకి పెరిగిపోతుందని, అలాగే డ్వాక్రా మహిళల్లో అప్పటినుంచి ఇప్పటి వరకు పావలా వడ్డీ రుణాల కోసం, అలాగే ఉచిత గ్యాస్, వడ్డీ లేని రుణాలు, డ్వాక్రా నిధుల్ని పెంచాలని, అప్పులను రద్దు చేయాలని ఈ డిమాండ్లతో ఐద్వా పోరాటాలు చేస్తుందని, ఆ రకంగా డ్వాక్రా మహిళలందరూ రాబోయే కాలంలో మహిళ సంఘం (ఐద్వా) ఇచ్చే పిలుపులో మీరందరూ భాగంస్వాములు కావాలని అన్నారు. మహిళా సాధికారతంటే ఒక ఫించన్ లేదా పక్కా ఇల్లు లేదంటే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందిస్తే అది మహిళా సాధికార తవుతుందా? అని మనం ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. మహిళా సాధికారత అంటే సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల్లో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతి రంగాల్లో భాగస్వామ్యం సాధించినప్పుడే, విద్య ఉద్యోగ రంగాల్లో రాజకీయ నిర్ణయ అధికారాల్లో సమాజ భాగస్వామ్యం సాధించటం సాధికార అవుతుందని అన్నారు. మహిళా విముక్తి కోసం సాగే ఉద్యమాల్లో మహిళలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కమిటీ సభ్యురాలు తోట రమణ, గంపల సత్యవతి, రాధా, సుమిత్ర, అలాగే డ్వాక్రా వివో సభ్యులు శారద, సావిత్రమ్మ, మరియు అంగన్వాడి నుండి తోట పుష్ప, సుభద్ర, సరోజినీ అలాగే మహిళా డాక్టర్ లక్ష్మి, ఏఎన్ఎం జయ,గ్రామ దీపిక కళ్యాణి, డ్వాక్రా లీడర్లు లక్ష్మీ, వెంకటమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బీఐ లైఫ్ మహిళా దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలోని ఎస్బీఐ లైఫ్ డివిజనల్ కార్యాలయం వేడుకలతో సందడిగా మారింది.మహిళా ఉద్యోగులను,టాప్ అడ్వైజర్ల కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా డీజీ డబ్ల్యూఓ అసిస్టెంట్ డైరెక్టర్ లావణ్య మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్ర గురించి విలువైన సందేశం ఇచ్చారు.ఎస్బీఐ లైఫ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల కృషిని కొనియాడారు.వారి అంకితభావం సంస్థ విజయానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.డివిజనల్ బ్రాంచ్ మేనేజర్ మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోదావరిఖని బ్రాంచ్ మేనేజర్,పెద్దపల్లి సీనియర్ యూనిట్ మేనేజర్లు,యూనిట్ మేనేజర్లు,ఎస్బీఐ లైఫ్ సిబ్బంది మరియు లైఫ్ మిత్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యం లో ఘనంగా మహిళా దినోత్సవం




మల్లాపూర్ మార్చి 08 ( ప్రజా కలం ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజు మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో స్వీట్లు పంపిణీ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోపిడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లి బేటి బచావో బేటి పడావో, ముద్ర యోజన ద్వారా మహిళలకు రుణాలు ఇలాంటి అనేక కార్యక్రమాల ద్వారా మహిళలకు బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దేశ అభివృద్ధిలో మహిళల యొక్క పాత్ర మరువలేనిదని మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు.

## సేవలు అమోఘం మానవత్వంలో మరో వజ్రం

### అంతర్జాతీయ మహిళల దినోత్సవ సందర్భంగా మహిళా మాతృ మూర్తులకు సన్మానం చేసిన సదర్ శ్రీను



(నందిగామ మార్చి 08 ప్రజాకలం ప్రతినిధి)

నందిగామ మండల కేంద్ర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళల దినోత్సవ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు పలు మహిళ సంఘాల ఆడపడుచులకు. మరియు గ్రామ పారిశుధ్య మహిళ కార్మికుళ్ళకు సన్మానం చేసిన సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ (సదర్ శ్రీను). ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సృష్టిలో జగతికి మూల ఆధారం మహిళ.అలాంటి మాతృమూర్తులను గౌరవించడం మన హిందు సాంప్రదాయం. అలుపెరుగని శక్తితో మనతో సమానత్వం సాధిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న మహిళలను చూసి ఎంతో గర్వపడాలి అన్నారు .మానవ సృష్టికి స్త్రీయే మూలమని స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని స్త్రీ పట్ల అమర్యాద పూర్వకంగా నడుచుకోవటం మంచిది కాదన్నాడు . ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు సంచరిస్తూ ఉంటారంటానీ మన వెన్నంటే ఉండి మనను సర్వదా రక్షించే స్త్రీ మూర్తులకు మనస్ఫూర్తిగా మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని సూచించారు . ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి , లోక్సత్తా దర్గా లక్ష్మణ్ కుమార్, కేశమోని అర్జున్, బాలకృష్ణ, నర్సింగ్ రావు, కుమార్, గణేష్, ప్రవీణ్, మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు

## వీల్ చైర్ క్రికెట్ జాతీయ టోర్నీ గెలిచిన క్రీడాకారులకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అభినందన

ఖమ్మం మార్చి 08(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నేషనల్ వీల్ చైర్ క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ ఈనెల 5వ తేదీన ఒడిశాలో జరగగా.. మంచి క్రీడా ప్రతిభ చాటి జట్టును విజేతగా నిలపడంలో భాగస్వాములైన జిల్లా వీల్ చైర్ క్రికెట్ క్రీడాకారులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అభినందించారు. జిల్లాకు చెందిన ఎస్ కే. సమీరుద్దీన్, బండి రాము, జె. సురేష్, హైదరాబాద్ కు చెందిన రమావత్ కోటేశ్వర్, మహమ్మద్ సమీ లతో కలిసి తాము గెలిచిన ట్రోఫీని ఎంపీ,కి చూపించగా.. ఈ సందర్భంగా వారందరినీ సత్కరించారు. ఎంతో పట్టుదలతో జాతీయ స్థాయిలో క్రీడా ప్రతిభను చాటి జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనది

**- నవాబుపేట్ ఎస్సై కే.అరుణ్ కుమార్**

**- నవాబుపేట్ పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు**



వికారాబాద్ జిల్లా మార్చి 08(ప్రజా కలం ప్రతినిధి ):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవాబుపేట మండలంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఉత్తమ ప్రతిభను కనబర్చిన మహిళలను సన్మానిస్తూ వారి సేవలను కొనియాడుతున్నారు.నవాబుపేట మండల పోలీస్ స్టేషన్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన మహిళ కానిస్టేబుల్ నిహారిక ను ఎస్సై కే.అరుణ్ కుమార్ ఘనంగా సన్మానిస్తూ వారి సేవలను కొనియాడిన్నారు.సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని ఆయన అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్సై కె. అరుణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లను ఘనంగా సన్మానించి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారని తెలిపారు. పోలీస్ వృత్తిలో సైతం మహిళలు రాణిస్తూ ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని తెలిపారు.మహిళా కానిస్టేబుల్ నిహారిక కానిస్టేబుళ్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఎస్సై వేణు కుమార్,ఏఎస్ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ రమేష్,రవీందర్ రెడ్డి,నరేష్,పరమేష్,జనర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**- మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య**


పాలేరు మార్చి 08( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోని శనివారం కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవి అన్న రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు. ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ లో సిపిఎంఎల్ ప్రజాపందా ఆ తర్వాత న్యూ డెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు, కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడు ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్ద కాలం పునాదులు వేస్తూ చేశాడని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఖమ్మం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య అన్నారు. శనివారం కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామపంచాయతీ బండమీ తండాలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ 1969లో డిగ్రీను వదిలేసి ఎస్ఎఫ్ లో కామ్రేడ్ భక్తుల వెంకటేశ్వర్ రావు తో పనిచేస్తూ ఆ తర్వాత అందులో 70 .72 ప్రాంతం నాటికి అజ్ఞాత జీవితానికి వెళ్లాడని 50 సంవత్సరాలు పాటు పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలోనే మార్చి 9 2016న బ్రెయిన్ స్ట్రోక్ తో అమరులయ్యారని ఆయన అన్నారు. కామ్రేడ్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా 9325న ఉదయం 11 గంటలకు ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఉపన్యాసాలు ఏర్పాటు ఉన్నాయని ప్రజలందరూ పాల్గొనవలసిందిగా. సభకు ముందు ఖమ్మం నుండి సైకిల్ మోటార్ ర్యాలీ ఉంటుందని బందెల వెంకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు. కూసుమంచి మండల నాయకుడు రాథోడ్ మచ్చు నాయక్. మాలో త్ బీమా. మాలో కేలి. భూక్య శంకర్. గుగులోతు రాములు. వీరమ్మ. సాలి. కమిలి. లక్ష్మి. మంగయ్య. రాజమ్మ. కాళీ. రాము. హాము. గజిలి, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గం



మధిర మార్చి 8 (ప్రజా కలం ప్రతినిధి) మధిర మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ నేతృత్వంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ ,బానోత్ రమణా నాయక్ ,వేల్పుల చెంచు ,షేక్ షన్ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు తదితరులు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపి ఇచ్చిన పదవిని అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తామని తెలియజేసినారు.

## మహిళల దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికులకు బహుమతులు అందజేసిన ప్రవీణ్ రెడ్డి

(నందిగామ మార్చ్ 08 ప్రజాకలం ప్రతినిధి) నందిగామ మండల కేంద్రంలోని ఏం ఏస్ న్ ల్యాబొరేటరీ కంపెనీ కాంట్రాక్టర్ బొర్ర ప్రవీణ్ కుమార్ రెడ్డి తన వద్ద పనిచేస్తున్న మహిళా కార్మికులకు మహిళా దినోత్సవ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విముక్తి కోసం పోరాడి సాధించుకున్న రోజు ఈరోజు అనాటి రోజు నుండి మహిళా దినోత్సవ



రోజుగా ప్రకటించబడింది. అన్ని రంగాల్లో సమానత్వంగా స్వసక్తితో ముందుకు రానిస్తున్న మహిళలను గౌరవించలి. మహిళలు మన కుటుంబాభివృద్ధికి సమాజాభివృద్ధికి దేశానికి శక్తిగా మన వెనక ఉండి మన ఎదుగుదలకి ఎంతో తోడ్పడుతారు. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కంపెనీలో పనిచేస్తున్న మహిళ కార్మికులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు

**- ప్రభుత్వ కళాశాలకు నిధులు మంజూరు పట్ల మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ హర్షం**

పాలేరు మార్చి 08(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపారు. కూసుమంచి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల కావాలనే అనేక సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఎవరు స్పందించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తొలిసారిగా కూసుమంచి వచ్చిన సమయంలో కూసుమంచికి జూనియర్ కళాశాల మంజూరు చేస్తానని హామినిచ్చారని, ఆ హామి మేరకు ఏడాది లోనే జూనియర్ కళాశాల మంజూరు చేయడం, తక్షణమే కళాశాలను మంత్రి ప్రారంభించారని తెలిపారు. అనంతరం



మూడు నెలల్లోనే నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5.50 కోట్లను మంజూరు చేస్తూ ఉన్నత విద్యా ప్రభుత్వ సెక్రటరీ యోగిత్ రాణా ఈ నెల ఆరవ తేదీన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రూ. 5 కోట్లను నూతన భవన నిర్మాణానికి, రూ. 25 లక్షలను ల్యాబ్ పరికరాల కొనుగోలుకు, కంప్యూటర్లు, ఆఫీస్ పరికరాల కొనుగోలుకు మరో 25 లక్షలను మొత్తంగా రూ. 5.50 కోట్ల నిధులను కేటాయించడం పట్ల కూసుమంచి మాజీ ఎంపిటిసి మాదాసు ఉపేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేపించడం పట్ల పొంగులేటికి అభినందనలు తెలిపారు. కూసుమంచి మండలానికి ఇటీవల కాలంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేపించడం తో పాటు విద్యార్థులకు జూనియర్ కళాశాలను నిధులు మంజూరు చేపించి కూసుమంచి మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. అందుకు గాను మంత్రికి కూసుమంచి మండల ప్రజల తరుపున, విద్యార్థుల తరుపునా ధన్యవాదాలు తెలిపారు. జూనియర్ కళాశాల వల్ల నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అన్ని రంగాల్లో మహిళలు కీలకపాత్ర పోషించాలి

**- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు**

అనంతగిరి మండలం మార్చి 8 (ప్రజా కలం)

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ఘనంగా నిర్వహిచారు ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా బీసీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు హాజరైనారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలకు సరైన గుర్తింపు గౌరవం నేటికీ లభించకపోవడం బాధాకరమని స్త్రీ లేని సమాజాన్ని ఊహించుకో జాలమని కేవలం ఎన్నికల సందర్భంలోనే బూర్జువా పార్టీలు తమతమ ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలను ఉద్ధరిస్తామని మహిళా సాధికారతకు కట్టుబడి ఉంటామని సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తమ ప్రభుత్వాలు పూర్తి తోడ్పాటు అందిస్తాయని కల్లబొల్లి మాటలు చెప్పి మహిళల ఓట్లను గంపగుత్తగా వేసుకొని తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరిచిపోవడం వల్లనే స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ మహిళలకు సరైన గుర్తింపు గౌరవం లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకట రమణాచారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ వివక్షత మాత్రం కొనసాగుతూ ఉన్నదిఅని వీటికి వ్యతిరేకంగా మహిళల్లో ఒక పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని స్వాతంత్రం వచ్చి ఇన్ని



దశాబ్దాల తర్వాత కూడా మహిళల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడ లాగే ఉందని ఈ దేశంలో ప్రతి 13 నిమిషాలకు ఒక మహిళ అత్యాచార వార్త వినే పరిస్తితి నెలకొని ఉన్నది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం చిలుకూరు మాజీ ఎంపీపీ కొండా అన్నపూర్ణ కోదాడ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు మండవ నాగమణి మండల అధ్యక్షురాలు యరసాని నాగమణి పోలేరి గూడెం మాజీ సర్పంచి బిట్టు నాగమణి పల్లపు మణెమ్మ పెద్దపులి జ్యోతి రెడ్డిపల్లిఉష దున్న శకుంతలకు సన్మానం చేసిన ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షులు మిగిడాల వీరయ్య దేశగాని సైదులు సాదే నాగేశ్వరరావు మట్టపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఆధునిక మహిళలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలి





ఖమ్మం మార్చి 08(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని శనివారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి జి ఉషశ్రీ అధ్యక్షులు పి సుధారాణి కార్యదర్శి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఉద్యోగ సంఘాలలో కూడా మహిళలు పాల్గొంటున్నారని గెజిటెడ్ విభాగంలో మహిళ విభాగం ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసినందుకు మహిళా విభాగ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనేక క్రీడ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా పాల్గొని ఉత్సాహంగా ఆటలు ఆడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి శ్రీజ అడిషనల్ కలెక్టర్ ఖమ్మం జిల్లా పాల్గొన్నారు మహిళా మణులలో ఉత్తేజం నింపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పి శ్రీజ, మాట్లాడుతూ మహిళా గెజిటెడ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు ఖమ్మం జిల్లా పరిపాలన నిర్వహణలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉందని రాష్ట్రంలోని అతిపెద్ద జిల్లాలోని రెండవ జిల్లాగా ఖమ్మం జిల్లా మహిళలు పరిపాలనలో తమదైన పాత్రతో ముందుకు పోతున్నారని అభినందించారు వారు నిరంతరం కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ కూడా ఉద్యోగ బాధ్యతలలో కూడా ముందున్నారని రాబోయే తరాలకు మహిళా అధికారులు మార్గదర్శకులుగా ఉండి వారిని ముందుకు నడిపించాలని రాబోయే తరానికి నేటి మహిళలు ఆదర్శంగా ఉండాలని అన్ని రంగాలలో కూడా ముందుకు వెళ్తున్నారని మహిళలు వెనకడుగు వేయవద్దని తమ పని చేస్తున్న కార్యాలయాలలో కూడా ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలని సూచించారు నేటి మహిళ యువత చాలా చిన్న వయసులోనే ఉద్యోగాలు సాధిస్తున్నారని వారిని అభినందించారు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్, అభినందించారు.

22 విభాగాలలో నిర్వహించిన క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విజేతలకు ప్రధానం చేశారు.ఈ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా ట్రెజరర్ రమేష్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ మహిళా కార్యదర్శి పి సుధారాణి జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ బాబు రత్నాకర్, జి రమేష్, వెటర్నరీ వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మన్యం రమేష్ బాబు జిల్లా బాధ్యులు డాక్టర్ హరీష్, శ్రీనివాస రావు , కిషోర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య , కార్యదర్శి మహేష్ , ప్రసాద్ అధ్యక్షులు సునీల్ రెడ్డి , కార్యదర్శి పుల్లయ్య , యూటీఎఫ్ రంజాన్ , దేవరకొండ సైదులు , ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ , కొణిదెన శ్రీనివాస్ కార్యదర్శి ,పి ఆర్ టి యు అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు , కనపర్తి వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి వీరస్వామి , జహీరుద్దీన్, డాక్టర్ సైదులు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, మహమ్మద్ గౌస్, మోహన్, కృష్ణార్జున రావు, బాలాజీ ,జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణశ్రీ, అరుణకుమారి, వై మంజుల, నాగేంద్ర కుమారి, శారద, డాక్టర్ సుజాత, హిమ సమీరా, ప్రమీల , వాసవి రాణి, రాజ్యలక్ష్మి , శైలజ, లావణ్య, లలిత, అరుణ, రమాదేవి, విజయ్ కుమారి, షాహినా బేగం, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.నాలుగో తరగతి ఉద్యోగ సంఘ అధ్యక్షులు కాంపాటి వెంకటరమణ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కోడి లింగయ్య టీఎన్జీవో నాయకులు తాళ్లూరి శ్రీకాంత్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ, ఆధ్వర్యంలో కళాబృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించాలి

**- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య**

**- మహిళా రైతులు ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలి**

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్**

వైరా మార్చి 08( ప్రజా కలం న్యూస్)

వైరా శనివారం ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య అన్నారు. శనివారం వైరా ఠాగూర్ కాలేజీ లో రైతు మహిళా నాయకురాలు,మాజీ ఎంపిపి బొంతు సమత అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా మహిళా రైతు సదస్సు లో ముఖ్య అతిథిగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య మాట్లాడుతూ వ్యవసాయ రంగం లో అనేక మార్పులు జరుగుతున్నాయి అని అన్నారు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనసరించకపోతే దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని, వాతావరణ మార్పులు కు అనుగుణంగా పంటలు సాగు చేయాల్సి అవసరం ఉందని అన్నారు.సన్న చిన్న కారు రైతులు, కౌలు రైతుల సాగు లో కుటుంబ సభ్యులు శ్రమ ఎక్కువగా ఉంటుంది అని అన్నారు. తెలంగాణ రైతు సంఘం





రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు రైతులను సాగుకు దురుము చేస్తున్నాయి అన్నారు, కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగం కు నిధులు కేటాయింపులు తగ్గించి కోత పెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించారని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని, దేశం లో 2014 నుంచి 2022 వరకు 1 లక్ష నాలుగు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అని అన్నారు, ఇటీవల తెలంగాణ రాష్ట్రం లో రోజు రోజుకు ముగ్గురు, నాలుగురు రైతులు ఆత్మహత్యలు వార్తలు వస్తున్నాయి. అని అన్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు కు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతు ఉద్యమం లో మహిళా రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు. వంద సంవత్సరాల క్రితమే క్లారా జెట్కన్, రోసా లగ్జెంబర్గ్ శ్రామిక మహిళా హక్కుల కోసం పోరాట ఫలితంగా శ్రామిక మహిళా చట్టాలు రూపొందాయి అని అన్నారు. శ్రామిక మహిళా దినోత్సవం ను పోరాట దినోత్సవం గా కాకుండా సాధారణ ఉత్సవాలు స్తాయి కి పెట్టుబడిదారులు,పాలక వర్గం తీసుకుని వచ్చింది అన్నారు. ప్రపంచంలో అని ముఖ్యమైన పోరాటాల్లో మహిళాల భాగస్వామ్యం లేకుండా విజయవంతం కాలేదని, రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం రైతు ఉద్యమం లో మహిళా పాత్ర ఉండాలని అన్నారు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షులు మాదినేని రమేష్ మహిళా రైతు సమన్వయ కమిటీ నాయకులు శీలం పకిరమ్మ, గుడ్డూరు ఉమ, నర్వనేని పద్మావతి,చింత నిప్పు సులోచన, గాలి అరుణ,మాజీ సర్పంచ్ దొడ్డపనేని జ్యోతి, మాజీ ఎంపిటిసి కిలారు లక్ష్మి, చింత నిప్పు ఉషా, రాధా,జయ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, చింత నిప్పు చలపతిరావు, కిలారు శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, దొడ్లపనేని కృష్ణార్జన్ రావు, మల్లెంపాటి రామారావు యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు, మాడపాటి రాజేష్, కామినేని రవి, కంచర్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించడం మన ఇంటి నుండే మొదలవ్వాలి

**- కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మార్చి 8 మహిళలకు మన దేశంలో అంత ప్రాధాన్యత ఉందని, మహిళలను గౌరవించడం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని బొజ్జగుప్ప ఏకో టూరిజం స్పాట్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్





మాట్లాడుతూ... మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో స్త్రీ పాత్ర అనేది చాలా ముఖ్యమైనదని, పురుషులతో సమానంగా ఏ రంగంలోనైనా తమ హక్కులను కాపాడుకోవడానికి ముందుండి ఎన్నో విజయాలు సాధించారని, అన్ని హోదాలలో కూడా సమాజంలో గుర్తింపు తెచ్చుకున్నది మహిళలే అని అన్నారు. భారతీయ సంస్కృతిలో స్త్రీలకు సముచిత స్థానాన్ని అందించారని, మనం నిత్యం ఆరాధించే విద్యా శక్తి, జ్ఞాన శక్తి స్వరూపురాలైన అమ్మవారు కూడా స్త్రీలే అని కొనియాడారు. స్త్రీని ఒక దేవతలా చూడడం, ఆమెను జాగ్రత్తగా కాపాడుకోవడం అనేది అనాదిగా మన రక్తంలోనే జీర్ణించిపోయిందని అన్నారు. బోజ్జుగుప్ప గ్రామంలోని గిరిజనులు చాలా కష్టజీవులని టూరిజం స్పాట్గా ఏర్పాటు చేయడానికి ఎంతో శ్రమించి ముందుకు వచ్చారని అన్నారు. సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న మన భద్రాచలంలో ఎంతోమంది టూరిస్టులు వస్తూపోతూ ఉంటారని, వారికి మన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు గిరిజన వంటకాలు తెలిసే విధంగా చేయడం కోసం ప్రయత్నం చ్టేశమని, అందుకు చాలావరకు సత్ఫలితాలు పొందామని తెలిపారు. గ్రామాలలో సహజంగా పండే కరక్కాయలు, ఇప్ప పూలు వాటిని అందంగా డిజైన్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసి వాటి ప్రాచుర్యాన్ని తెలపడం కోసం ప్రయత్నిస్తున్నామని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు మాట్లాడుతూ... మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాలని తెలిపారు. సమాజంలో మహిళలకు అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. సమాజంలో పురుషులతోపాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని, విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని, అమ్మాయిల చదువు ప్రతి కుటుంబానికి వెలుగు ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛని ఇస్తూ మంచి విద్యను అందించాలని, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యుల ప్రోత్సాహం చాలా అవసరం అని, పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాలని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ కలిసి జిల్లా కలెక్టర్, శాసనసభ్యులను సన్మానం చేశారు. దిగ్విజయంగా మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని కూడా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు సన్మానించి అనంతరం గిరిజన మహిళలు తయారుచేసిన రాగిజావను సేవించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా శక్తి ఉపాధ్యక్షురాలు సుధారాణి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గజ్వేల్:08 మార్చ్ 2025
( ప్రజా కలం ప్రతినిధి)

మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ అన్నారు. శనివారం గజ్వేల్ లో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందుగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో శాంతి సేన అధ్యక్షతన జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిస్ హైదరాబాద్ ఎన్నికైన జ్ఞానేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, మిస్ హైదరాబాద్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందు సాగాలని ఈ సందర్భంగా సూచించారు. పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వెళ్తున్నారని, భవిష్యత్తులో మహిళలు ఈ తల్లిదండ్రులకు కొడుకులు లేని లోటు తీర్చే విధంగా తయారు కావాలని తెలిపారు. సృష్టికి మూలం ఒక మహిళ అని ఈ ప్రపంచంలో వెలుగునిచ్చేది స్త్రీ, స్త్రీ లేనిదే మానవతా మనవడా లేదన్నారు. మహిళలకి ముఖ్యంగా విద్యార్థులకు తల్లిదండ్రుల నుండి సమాజం నుండి సహకారం పూర్తిగా లభించాలని ఆ విధంగా సపోర్ట్ దొరికినప్పుడు ఏ స్థాయికి అయినా మహిళలు వెళ్లగలుగుతారు అని నేడు మహిళల మీద జరుగుతున్న అనేక హింస కాండము ఎదుర్కొనే విధంగా ఆడపిల్లలను పెంచాలని ఆడపిల్లలు ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందాలని వీరికి కుటుంబంతో పాటు తోటిఉద్యోగులు సహకారం కూడా పూర్తిగా కావాలని సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. శాంతి సేన అధ్యక్షులు నెహ్రూ యువ కేంద్ర ముఖ్య సలహాదారుడు చంటి మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది వేడుకగా జరుపుకుంటున్నాము కానీ అది ఒక ఉద్యమం నుంచి పుట్టినది అమెరికాలోని న్యూయార్క్ లో ప్రారంభమైన ఉద్యమం పనికి తగిన వేతనాన్ని ఇవ్వాలి అని ఆనాటి మహిళలు సాధించుకున్న ఉద్యమమే ఈనాడు మన మహిళలంతా జాతీయస్థాయిలో మహిళా దినోత్సవం గా జరుపుకుంటున్నారు అని తెలియజేశారు




ముఖ్యంగా ప్రతి మహిళ తన కుటుంబ వ్యవస్థను బాగువరచుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జయశ్రీ, డాక్టర్ మంజుల, డాక్టర్ త్రివేణి, డాక్టర్ సమీక్ష, నర్సింగ్ సూపరింటెండెంట్, నర్సింగ్ ఆఫీసర్స్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మల్కాజిగిరి మార్చు08 (ప్రజా కలం ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఆనంద్ బాగ్ క్యాంప్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు కాంగ్రెస్



పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి మహిళలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, బీకే శ్రీనివాస్ గుండా, నిరంజన్, మహిళా నాయకులు ఆశ, రోజా రమణి సుమలత యాదవ్, భాగ్యరాణి, కృష్ణవేణి, శారద, నజియా, లక్ష్మీ, ఇంద్ర ప్రియదర్శిని, చిత్ర, గోకుల్, నిర్మల, కనక లక్ష్మీ, సంగీత, రామ, లీల, చైనా, రాణి, మేరి నాగలక్ష్మి తో పాటు స్థానిక నాయకులు, మంద భాస్కర్, బాబు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, సంతోష్ రాందాస్ ముదిరాజ్, పి వి సత్యనారాయణ, పంజా శ్రీనివాస్ యాదవ్, బాలరాజు యాదవ్, రాజు కన్నా గ్యర ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాదినోత్సవం సందర్బంగా ఉచిత మెగా వైద్య శిభిరం... వైద్యపరీక్షలు, మందుల పంపిణీ

కంటోన్మెంట్:మార్చ్ 8 ప్రజాకలం ప్రతినిధి



అంతర్జాతీయ మహిళాదినోత్సవం పురస్కరించుకుని కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరి గాంధీ నగర్ లో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఏడో వార్డ్ మాజీ సభ్యుడు ప్యారా సాని శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన ఈ వైద్య శిబిరం మద్యహానం వరకు కొనసాగింది. మోకాళ్ళ నొప్పులు, దగ్గు, జ్వరం, కంటి సంబందించిన వ్యాధులను కలిగిన వారికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారని ఆయని వివరించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 200 మంది సద్వినియోగం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ స్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల రుక్మయ్య, పెర్మల్, చిన్నన్న, రాజా రెడ్డి, ఉమేష్, సురేష్, మణి, సంపక్క, జయ, అర్చన, రాగిణి, పద్మావతి, లావణ్యలు తదితరులు పాల్గొన్నారు...

## పెద్దాపూర్ లో మెగావాట్ అంపియర్ పవర్ ట్రాన్సార్మరం ఏర్పాటు



ప్రజా కలం ప్రతినిధి మెదక్ మార్చు 08 మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ లో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన ఐదు మెగావాట్ అంపియర్ పవర్ ట్రాన్ ఫార్మర్ ను విద్యుత్ శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ చర్యలు తీసుకుంటుందని అన్నారు. గడి పెద్దాపూర్ గ్రామంలో రానున్న రోజుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అధికారులు సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. గడి పెద్దాపూర్ లో కోటి రూపాయలతో అదనపు ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్య లేకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ సూపర్డెంట్ యం శంకర్, మెదక్ డివిజన్ ఇంజనీర్ చాంద్ పాషా, మెదక్ ఏ డి ఈ మోహన్ బాబు, పాపన్నపేట ఏడి శ్రీనివాస్, రేగోడు ఏఈ యాసిన్ హాలి, అల్లాదుర్గం ఇన్చార్జి ఏఈ నవాజ్, లైన్ ఇన్స్పెక్టర్ తాసిక్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వి ఎస్ అర్

హైదరాబాద్,మార్చి08 (ప్రజా కలం ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హరి నగర్, రామ్ నగర్ లోని రాష్ట్ర ఎస్సీ ఉపకులాల సంఘం అధ్యక్షురాలు సాలమ్మ, కల్పనా, లలిత, అనురాధ, తిరుమల, సబిత బృందం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్మిక నాయకులు వి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని



పలువురు మహిళలు సన్మానించారు. శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడంతోపాటు అన్ని రంగాలలో మహిళలు ఉన్నారని మహిళలు లేని సమాజం లేదని వారిని ఎల్లప్పుడూ గౌరవించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మి, ప్రొఫెసర్ నందు, నరసింహ ప్రొఫెసర్, రచయితి శ్యామల, ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్, సిరిగిరి శ్యామ్, సత్యనారాయణ, అరుణ్, వెంకటేష్, నర్సింగ్ సోను తదితరులు పాల్గొన్నారు.

## రెండో రాజధానిగా వరంగల్

### సీఎం రేవంత్ రెడ్డి మనసులోని మాట బయటకి వెల్లడించిన మంత్రి సురేఖ



హైదరాబాద్, మార్చి 8 (ప్రజా కలం ప్రతినిధి)

వరంగల్ రాష్ట్ర రెండో రాజధానిగా సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని మంత్రి కొండ సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం హైదరాబాద్ లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కలిసిన తరువాత ఆసక్తికర మాటలను పంచుకున్నారు. వరంగల్ లో ఇప్పటికే ఏయిర్ ఫోర్ట్ ఏర్పాటుకు కేంద్రం అనుమతి లభించిందని, అందుకు సంబంధిన ఫనులు శరవేగంగా ముందుకు సాగుతున్నయని పేర్కొన్నారు. ఇక రైల్వే కోట్ ఫ్యాక్టరీ కూడా త్వరలోనే రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు సహకరించడంలదేని మంత్రి సురేఖ ఆరోపించారు. వారు సహకారం అందించినా? లేక పోయినా తమ పద్దతిలో ముందుకు సాగుతుమని స్పష్టం చేశారు. కేంద్ర నిధులు తీసుకువచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని వెల్లడించారు. ఇక రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరమన్నారు. కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.




## సమాజ హితం కొరకు జర్నలిస్టుల వార్తలు ఉండాలి

### : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్:08 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

అక్రమార్కుల వెన్నులో భయం పుట్టేలాగా జర్నలిస్టుల వార్తలు ఉండాలని అది సమాజ హితం కొరకు ఉపయోగపడాలని అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కఫార్ ప్రసాదరావు డైరీ ని అందించి జర్నలిస్టుల సమస్యల కోసం పరిష్కారం కోసం యూనియన్ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జర్నలిస్టుల పేరు చెప్తే అవినీతిపరులు గుండెల్లో రైళ్లు పరిగెత్తే లాగా ఉండాలని దేశంలో జరుగుతున్న చెడుపై జర్నలిస్టులు పోరాటం చేసి సామాజిహితంలో తమ పాత్ర పోషించాలని కోరారు. రాబోయే రోజుల్లో మంచికి చెడుకు తేడా లేకుండా పోతుందని అది జర్నలిస్టులు మంచి వైపే ఉండి చెడుపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఫేక్ వార్తలు ఖండించి నిజాలను నిర్భయంగా చెప్పే జర్నలిస్టుల వైపే భారత ప్రభుత్వం భారత ప్రజలు మద్దతుగా ఉంటారని తెలిపారు. తెలంగాణలో అనేక సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అలుపెరుగని పోరాటానికి అభినందనలు తెలిపారు. జర్నలిస్టులో అనేవారు నిరంతరం కొత్త కొత్త విషయాలను సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేలాగా ప్రభుత్వాలపై అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి మంచి సమాజ నిర్మాణంలో జర్నలిస్టులు పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వాలు తప్పు చేసిన మంచి చేసిన వాటిని ప్రజల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు.



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాప్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో ఆర్టిస్ట్రీ జ్యువలరీ షో

మల్కాజిగిరి,మార్చి08,(ప్రజా కలం ప్రతినిధి )

ఏ.ఎస్.రావు నగర్ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో శనివారం ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ను నగరానికి చెందిన అయిదుగురు ప్రముఖ మోడళ్లు ఘనంగా ప్రారంభించారు.ఈ షో మార్చి 08 నుండి మార్చి 11 వరకు నిర్వహిస్తానని అందరూ సద్వినియోగం చేసుకోవాలని స్టోర్ హెడ్ షిహాబ్ తెలిపారు. ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జ్యువలరీ ఒక



విశిష్ట ఆభరణాల ప్రదర్శనని ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుందన్నారు. అనంతరం మోడళ్లు, వినియోగదారులు,స్థానిక మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందని ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ,నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్యుఐడీ బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ,నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని మలబార్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నేడు 375కి పైగా షోరూములు,14 హోల్‌సేల్ యూనిట్లు,కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా,కెనడా,యూకే, యూఎస్ఏ,మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్‌వర్క్ కలిగి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ షిహాబ్ అసిస్టెంట్ స్టోర్ హెడ్ మిథున్,స్టోర్ మేనేజర్లు భాస్కర్,విక్రమ్,మార్కెటింగ్ హెడ్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మల్కాజిగిరి,మార్చి08(ప్రజా కలం ప్రతినిధి)

తార్నాక నారాయణ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఏఎస్ కే కిరణ్మయి,కరూర్ వైశ్యా



బ్యాంక్ మేనేజర్ మాధురి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో, ఉన్నత స్థానాలలో ఉంటూరాన్నారు.అటు గృహిణిగా,ఇటు వృత్తి పరంగా రాణిస్తురాన్నారు. క్రీడా రంగాలలో కూడా ముందంజలో ఉంటున్నారు. ఒక మహిళ ఇవన్నీ సాధించాలంటే ఇంట్లో వారి ప్రోత్సాహం ఎంతో అవసరం అన్నారు.అలా ఉన్నప్పుడే ప్రతి మహిళ దేన్నైనా సాధించగలదని తెలిపారు. అనంతరం అతిథులను పాఠశాల యాజమాన్యం సన్మానించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వేన్, ఈ- చాంప్స్ కో ఆర్డినేటర్ లక్ష్మీ భవాని,ఈ- కిడ్జ్ కో- ఆర్డినేటర్ నూర్,ఈ చాంప్స్ సరిత,ఈ-కిడ్జ్ షాహీన్, పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీపాద రావు జయంతి ఉత్సవాలు

## పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ప్యాడ్స్ పంపిణీ

మల్కాజిగిరి,మార్చి08 (ప్రజా కలం ప్రతి నిధి)

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తగినంత ప్రోత్సాహం అందిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎస్ఎస్ఎస్ యువసేన వ్యవస్థాపకుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి అన్నారు.మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో వారం రోజులపాటు ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్స్ అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.10 వ తరగతి విద్యార్థులు పరీక్ష సమయంలో చదువు పై దృష్టి సారించాలని మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎలైట్ నాచారం అధ్యక్షుడు మామిడాల రాజారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుక కృష్ణా రెడ్డి,జావీద్, శేఖర్ ,ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు కిషోర్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి,కరుణాకర్,సాయిచంద్, ఆరెల్ల శ్రీధర్,అలేటి శ్రీకాంత్, అక్షంత్ పడాల,నవీన్ యాదవ్ ,సెబాస్టియన్, కమల్,జెస్సీ,సన్ని,యశ్వంత్, మహేష్,సృజల్,వజీర్ తధితరులు పాల్గొన్నారు.







# స్థానిక సంస్థల పదవులన్నీ ఖాళీ...

- సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన
- అన్నింటా కుంటు పడుతున్న అభివృద్ధి
- ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో తెలియని పరిస్థితి ?
- రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం
- ఎన్నికలు నిర్వహించలేని దుస్థితిలో ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శలు

ప్రజా కలం ప్రత్యేకం..



ఎల్లారెడ్డి మార్చ్ 08 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాలం గడుస్తున్నా ఇప్పటివరకు కాల పరిమితి ముగిసిన స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీలు, సహకార సంఘాలకు పాలకవర్గాలు లేకుండా పోయాయి. అయితే ఇటీవలే సహకార సంఘాల పదవీ కాలాలను మరో మూడు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిన విషయం తెలిసిందే. స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులు లేక పోవడంతో అభివృద్ధి కుంటు పడడడమే కాకుండా పారిశుధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి పలు రకాల వ్యవస్థలు నిర్వీర్యమైపోతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించలేని దుస్థితిలో ఉందని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 32 జిల్లాల్లోని 535 మండలాల పరిధిలో మొత్తం 5,984 ఎంపీటీసీ స్థానాలు, 32 జిల్లాలకు 32 జడ్పీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, 535 జడ్పీటీసీ స్థానాలు, 535 చొప్పున ఎంపీపీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు 5,984 ఎంపీటీసీలు, 12,848 సర్పంచ్ స్థానాలు ఎన్నికల నిర్వహించకపోవడంతో ఖాళీగా ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు దానిని నిలబెట్టుకునేందుకు కుల గణన సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. కానీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేసింది కొన్ని అడ్డంకులు ఎదురయ్యాయి. వాటిని అధిగమించేందుకే సమయం తీసుకుంటుందని అధికార పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. రానున్న మే లేదా జూన్ నెలలో స్థానిక సంస్థలన్నింటికీ కొద్దిరోజుల వ్యవధిలోనే ఎన్నికలు నిర్వహిస్తారని సమాచారం. కాగా మరోవైపు ప్రతిపక్ష పార్టీలు కనీసం పాలకవర్గాల కాల పరిమితి పూరితైన స్థానిక సంస్థలకు ఎన్నికలకు నిర్వహించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శిస్తున్నాయి. ఇంత చేతకాని ప్రభుత్వాన్ని తాము గతంలో ఎన్నడూ చూడలేదని ప్రతిపక్ష పార్టీల నేతలు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ఏదేమైనా రాష్ట్రంలోని పదవి కాలాలు ముగిసిన స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి పాలన కుంటుపడుతుంది.

# కన్నతల్లిని బండరాయితో కొట్టి చంపిన నిందితులు

## నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ పంపించిన తొగుట సీఐ షేక్ లతీఫ్.




సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 08.

కన్నతల్లిని బండరాయితో కొట్టి చంపిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపడం జరిగిందని తొగుట సిఐ షేక్ లతీఫ్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 06 గురువారం ఉదయం 10:00 గంటలకు నిందితులు ముగ్గురు కలిసి మెదక్ జిల్లా శంకరంపేట మండలం కోర్విపెల్లి గ్రామానికి చెందిన మృతురాలు సింగమొల్ల లక్ష్మి (49) ఆమెను కొన్ని రోజుల నుండి కుటుంబంలో జరుగుతున్న గొడవల విషయంలో చంపాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారమే గురువారం ఉదయం 10:00 గంటలకు బండరాయితో తలపై కొట్టగా బలమైన రక్త గాయాలు కాగా వెంటనే గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అదే రోజు సాయంత్రం 6:00 గంటలకు లక్ష్మి మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు విచారణ చేపట్టగా మెదక్ జిల్లా శంకరంపేట మండలం కోర్విపెల్లి గ్రామానికి చెందిన మృతురాలి కొడుకు కోడలు సింగమొల్ల స్వామి - సింగమొల్ల మౌనిక అలాగే సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన చామంతి బాలమణి ముగ్గురు నిందితులు కలిసి లక్ష్మిని బండరాయితో దాడి చేసి హత్య చేశారు. ఈ ముగ్గురు నిందితులను విచారించగా ఒక సంవత్సరం క్రితం నిందితుడు స్వామికి కూతురు పుట్టింది. కూతురు పుట్టిన మూడు రోజులకు స్వామి తండ్రి మరణించినందున అప్పటి నుండి వారి సంసారంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవలు మనసులో పెట్టుకుని పై ముగ్గురు నిందితులు కలసి లక్ష్మిని బండరాయితో కొట్టి హత్య చేయడం జరిగిందని ఒప్పుకోవడం జరిగిందన్నారు. ముగ్గురు నిందితులు నేరం ఒప్పుకున్నందున, నేరస్తులు నేరం చేయడానికి ఉపయోగించిన బండరాయి, మోటార్ సైకిల్ రెండు సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ముగ్గురి నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తొగుట సిఐ లతీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య సంఘాలకు ప్రభుత్వ సాయం

# కోటీశ్వర్లుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

**కంటోన్మెంట్ మార్చ్ 8 ప్రజాకలం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో కోటి మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రసూల్ పురా రెండో వార్డులోని సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ కమ్యూనిటి హాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు శాంసన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయను ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.మహిళల సంక్షేమం,సాధికారిత కోసం సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు.ఇందిరమ్మ కాంటీన్లు, పెట్రోల్ పంపు లు, గ్యాస్ ఏజెన్సీలు, సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ లు, ఆర్టీసీ బస్సులను కూడా మహిళా సంఘాలకు అందజేసి వారు ను వ్యాపార రంగంలో ప్రోత్సహిస్తున్నారి స్పష్టం చేశారు. మహిళా సంఘాల సభ్యులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళలకు,నియోజకవర్గ అభివృద్ధికి కావల్సిన నిధులు ప్రభుత్వం నుండి తీసుకువస్తాని హామీ ఇచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు పోటీలు నిర్వహించగా గెలుపొంది వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిడిఓ డా. స్వప్న, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి సుధ, మహిళా మండలి అధ్యక్షురాలు యూసుబ్ భాను, డా. సుష్మ , శ్రీమతి శాంసన్ పద్మ, శ్రీమతి వనజ గారితో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..



# తెలంగాణ రాష్ట్ర ప్రపంచ శాంతి సామరస్యం అధ్యక్షురాలిగా : రానా తబస్సుమ్





నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి
ముదస్సర్ అలీ మార్చి 08 (ప్రజా కలం)

అపారమైన గర్వం మరియు గౌరవ క్షణంలో, రాణా తబస్సుమ్‌ను ప్రపంచ శాంతి సామరస్యం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు, ఇది శాంతి మరియు సామాజిక ఐక్యతకు మార్గదర్శిగా ఆమె ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి సిఫార్సుపై సంస్థ చైర్మన్ హాజీ షకీల్ సైఫీ ప్రకటించిన ఈ ప్రతిష్టాత్మక నియామకం ప్రపంచ శాంతి సామరస్యం యొక్క ప్రధాన పోషకురాలు ఆమె కరుణామయ నితిన్ గడ్కరీతో, మానవతా కారణాల పట్ల ఆమె అచంచలమైన అంకితభావానికి మరియు సామరస్యం మరియు జాతీయ సమగ్రత కోసం ఆమె అవిశ్రాంత కృషికి నిదర్శనం.తన నిస్వార్థ సేవకు పేరుగాంచిన రాణా తబస్సుమ్ శాంతికి శక్తివంతమైన న్యాయవాది, సోదరభావం మరియు పరస్పర గౌరవం యొక్క వాతావరణాన్ని పెంపొందించారు. ఆమె నాయకత్వం పరివర్తన ప్రభావాన్ని తీసుకువస్తుందని, తెలంగాణ మరియు అంతకు మించి ప్రపంచ శాంతి సామరస్యం NGO యొక్క లక్ష్యాన్ని బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. దార్శనికత మరియు స్ఫూర్తిదాయక సంకల్పంతో, ఆమె ఆశకు చిహ్నంగా నిలుస్తుంది, ప్రేమ మరియు ఐక్యత విభజనపై విజయం సాధించే ప్రపంచం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తుంది.

ఈ అర్థమైన గుర్తింపు కేవలం ఒక బిరుదు మాత్రమే కాదు, సమాజానికి ఆమె చేసిన అసాధారణ కృషికి ఒక వేడుక. ఆమె మార్గదర్శకత్వంలో, శాంతి కోసం ఉద్యమం లెక్కలేనన్ని జీవితాలపై చెరగని ముద్ర వేస్తూ కొత్త శిఖరాలకు చేరుకుంటుంది. మంత్రి నితిన్ గడ్కరీ మరియు హాజీ షకీల్ సైఫీలకు రాణా తబస్సుమ్ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




# వరల్డ్ రికార్డు సృష్టించిన పంజాల కార్తిక కలామ్స్ వరల్డ్ రికార్డ్స్ వారి గుర్తింపు

సిద్ధిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 08.

సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పంజాల కార్తిక అనే విద్యార్థి మార్చ్ 8, 2025న చెన్నై, తమిళనాడు రాష్ట్రంలో జరిగిన ఆవర్తన పట్టికలలోని 118 మూలకాలను 8 సెకండ్ల 85 మిల్లీ సెకండ్స్ లలో చెప్పి ప్రపంచ రికార్డును సృష్టించిందని ఈ విషయాన్ని కలామ్స్ వరల్డ్ రికార్డ్స్ వారు గుర్తించారని బేగంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి తెలియజేశారు. విద్యార్థి కార్తికను మరియు గైడ్ ఉపాధ్యాయులు కొల్కూరు భాస్కర్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

---

# మహిళలు స్వశక్తితో ఎదగాలి.

## స్త్రీ లేకపోతే సృష్టి లేదు. అడ్వకేట్ రోహిణి రెడ్డి




సిద్దిపేట:08 మార్చ్
( ప్రజా కలం ప్రతినిధి)

స్త్రీ లేకపోతే సమాజమే లేదని, మహిళలను గౌరవించడం అందరి బాధ్యత అని అడ్వకేట్ రోహిణి రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హాసిని ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రోహిణి రెడ్డి పాల్గొని నిర్వాహకురాలు ప్రసన్నతో కలిసి పలువురు మహిళలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పురుషులు అనే తేడా లేకుండా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు. మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు ఉచిత శిక్షణ ఇస్తున్నందుకు హాసిని శిక్షణ కేంద్రం సభ్యులను అభినందించారు. భారత రాజ్యాంగం మహిళల రక్షణ కోసం అనేక అమలు కురుస్తుందన్నారు. మహిళా లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లహరి, రజిత, సప్న,పద్మ, విజయ, మమతా పలువురు పాల్గొన్నారు.

# కుషాయిగూడ డిపోలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

మల్కాజిగిరి,మార్చ్ 08(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపోలో ఘనంగా మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు చేస్తున్న సేవలు గుర్తు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళల బలాన్ని,శక్తిని సూచిస్తుందని వారిని గౌరవించే విధంగా ఉమెన్స్ డేకు శుభాకాంక్షలు తెలపండి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలను గౌరవించే దినోత్సవం ఒక మగవాడి విజయం వెనుక ఒక తల్లి, చెల్లి,అక్క,కూతురు...ఇలా ఎవరో ఒక స్త్రీమూర్తి ఉండే ఉంటారన్నారు. వారి త్యాగాలను గుర్తిస్తూ వారి శక్తిని రెండింతలు చేసేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీ జీవితంలో మీకు అండగా నిలిచిన మహిళలకు ఇలా శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్యఅతి ఎల్ కె హాస్పటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల్లో ముఖ్యంగా రెండు రకాల క్యాన్సర్లు ఉంటాయన్నారు. అందులో బెస్ట్ క్యాన్సర్ రెండోది సర్వైకల్ క్యాన్సర్ మహిళల్లో ఎక్కువగా ఈ రెండు రకాల వ్యాధులు వస్తున్నాయని వీటికి ముందు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు,అసిస్టెంట్ మేనేజర్ మెకానిక్ వ్యాసు,డిప్యూటీ సూపరిండెంట్ అకౌంట్స్ దుర్గా,సెక్యూరిటీ విభాగం కె ఎస్ రెడ్డి,ఎస్బిఐ రత్నమ్మ , వెల్ఫేర్ మెంబర్స్ రాములు మహేదర్ రెడ్డి,మహిళా కండక్టర్లు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పోచంపల్లి మండల కేంద్రంలో 30 పడకల ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

## డి ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ

భూదాన్ పోచంపల్లి మార్చ్ 08, (ప్రజా కలం ప్రతినిధి)

శనివారం పోచంపల్లి మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కరు మాత్రమే మెడికల్ ఆఫీసర్ గా పోస్టింగ్ ఉండడంతో ప్రజలు వైద్యం పూర్తిస్థాయిలో అందుకోలేకపోతున్నారని, అదనంగా ఇద్దరూ మెడికల్ ఆఫీసర్లను నియమించాలని అన్నారు. 24 గంటలు వైద్యం




అందుబాటులో లేదని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ పోస్టింగ్ నియమించాలని అన్నారు ఈ సర్వేలో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ చేసి 30 పడకల ఆసుపత్రిగా ఏర్పాటుచేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.సర్వే కార్యక్రమంలో దుబ్బాక జగన్ మంచాల మధు, లక్ష్మీపతి బుగ్గ లక్ష్మయ్య. యాదగిరి, చిన్నపాక సన్నీ, దేవిగారి మహేష్ పాల్గొన్నారు.

# రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

## జిల్లా ఉపాధ్యక్షుడు కోట రామచంద్ర రెడ్డి

భూదాన్ పోచంపల్లి మార్చ్ 08, (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రైతులకు అనేక వాగ్దానాలను విస్మరించిందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటా రామచంద్ర రెడ్డి అన్నారు శనివారం



రోజున రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం సభ్యత్వం చేర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హామీల పేరుతో అధికారంలోకి వచ్చి నేడు రైతు సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వమని అన్నారు ఇప్పటికే అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతు భరోసా పేరుతో ఇస్తామని చెప్పి నేటి వరకు రైతు భరోసా కల్పించకుండా సంవత్సరం పాటు ఆలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే రైతులకు రైతు భరోసా చెల్లించాలని అదేవిధంగా రైతంగ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి మొత్తం అధ్వానంగా ఉందని దానివల్ల వర్షాలు వచ్చినప్పుడు చెరువులను తలపిస్తూ ప్రమాదకరంగా ఉన్నాయని వెంటనే మరమత్తులను చేపట్టాలని ఈనెల 26వ తేదీన జరిగే పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రద చేయాలని వారు కోరారు. వీటితోపాటు కార్యక్రమంలో మంచాల మధు, రవీందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పాండు రెడ్డి, రాములు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేటి మహిళ!



సబ్బు నాగ సునిత
ప్రజా కవి
రాజుపేట
సెల్:-
9573996828

ఓ మహిళా
తెలుగు వాకిల్లలో కళ్లాపి జల్లి
ముగ్గులు పెడుతూ తూరుపు తెలవారగా
ఈ నిలువు దోపిడీ సమాజంలో,,,,,,,!
వరి నాట్లల్లో,,,,,కుప్పనూర్పిళ్లలో
పత్తి చేలల్లో,,,,,,మిరప తోటల్లో
పంట ఏదైనా నీవై!
మగవాళ్ళతో సమానంగా దినసరి కూలీవై
పనికి సమాన కూలీ పైకం పొందలేక
కురిసే బ్రతుకు జడివానలో ముద్దై!
ఇక బస్తీల్లో కాలేజీ చదువుల్లో సరస్వతివై
అబ్బాయిల కంటే గొప్పగా చదివి
ఇంజనీరింగ్,మెడిసిన్,సైన్స్,ఆర్ట్స్
ఇది అది అనకుండా అన్ని రంగాలలో మేటివై!
గవర్నమెంటు ఉద్యోగాల్లేక
ప్రయివేటు టీచర్,,,,,,ప్రయివేటు లెక్చరర్
సాఫ్టువేరు ఇంజనీర్,,,,,,మెడికల్ ప్రాక్టీషనర్
ప్రయివేటు అన్నిరంగాలలో,,,,,,,,,,,,,!
ఆడవాళ్లని చూడకుండా
వెట్టిచాకిరీ చేయించుకునే యాజమన్యం
నీ నిస్వార్థ సేవకు అందేది తృణమో ఫణమో!
మాయలోళ్ల సినిమాల్లో,టీవీల్లో
నిన్ను అసభ్యంగా చూపించే నైజం!
వెర్రి మొర్రి కుర్రకారు
నిన్ను అవమానించి అభాసుపాలు చేస్తే!!?
సహనంలో అవనిని మించిన అవనివి!
క్రీడల్లో మేటివై దేశ పతాకాన్ని వినువీధిలో ఎగరేశావ్!
నాటి భారత కోకిల సరోజినీనాయుడు
నిన్న మొన్నటి ప్రధాని ఇందిరా ప్రియదర్శిని
వినీల ఆకాశంలో సేదతీరిన కల్పనా చావ్లా
భారతరత్న సంగీత చూడామణీ ఎం ఎస్ సుబ్బలక్ష్మి
మహిళా,,,,,,,,భరతమాత సిగాలో
ఎన్నెన్ని కీర్తి పతాకాలో గదా!!
మహిళా,,,,,నీ హృదయ వేణువుకు ఎన్ని గాయాలో గదా
మహిళా,,,,,ధరిత్రి నిండా నీవే!
ఆ వినీల గగనంలో చూడచక్కని చందమామ
కురిపించే చల్లని వెన్నెలను దోసిట్లో పట్టలేము సుమా!!




# చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్ట్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ, మార్చి 08 (ప్రజా కలం)

చోరీలకుపాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం విలేకరులకు వెల్లడించారు. నగరంలో ఇటీవల వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా.. ఇటీవల నగరంలోని ట్రాన్స్ పోర్ట్ ఆఫీసులో చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో వారి నుంచి చోరీ చేసిన రూ. 10.17 లక్షల నగదు, ఆటోను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు.కేసులుపట్టుబడిన నలుగురు నిందితులపై ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 40కిపైగా కేసులు నమోదై ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. నగరంలోని అన్నీ పోలీస్ స్టేషన్లలో పాటు డిచ్ పల్లి, వర్ని, బోధన్, బాన్సువాడలలో కేసులు ఉన్నాయన్నారు. కేసు ఛేదనలో కృషి చేసిన సీఐ శ్రీనివాస్ రాజ్, మూడో టౌన్ ఎస్సై హరిబాబు, సీసీఎస్ సీఐ సురేశ్, రవీందర్, అబ్బులు, చమీంద్, సంగేష్, సిబ్బందిని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అభినందించారు




# బి.పి.ఎస్ ఒలింపియాడ్ పాఠశాలల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) చింతల్, వెంకటేశ్వర నగర్ లోని బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో శనివారం టి. వి.ఆర్. విద్యాసంస్థల చైర్మన్ టి వి ఆర్.కోటిరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అబ్బుర పరిచారు. ఈసందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ... మహిళల యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను అభినందించారు. మహిళలు లేని అభివృద్ధి చీకటి వంటిదని గుర్తు చేశారు. ఇందులో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్త్రీ కుటుంబానికి కళ్ళు, ఇంటికి దీపం ఇల్లాలు..మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

సూరారం కాలనీలోని ది కనొలెడ్జి ఐకాన్ స్కూల్ లో ఏర్పటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సూరారం మహిళా పోలీస్ అధికారిణి లీమాలు పాల్గొన్నారు. ఈసందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ... మహిళా దినోత్సవం" అని పిలువబడే మొట్టమొదటి మహిళా దినోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి 28, 1909న న్యూయార్క్ నగరంలో పునాది పడిందన్నారు. మార్చి 8 మహిళలకు అంకితమైన రోజు ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారని గుర్తు చేశారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలు సాధిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు అని సురేష్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాల నిర్వహించేది కూడ మహిళనే అన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, స్థానిక పోలీసు శాఖ మహిళా అధికారులు ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, శంకర్, విజయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) జీడిమెట్ల




పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని శాలువాతో మెమెంటోతో సత్కరించారు. అనంతరం జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ హౌస్ కీపింగ్ మహిళలకు చీరలు బహుమతిగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళల పట్ల గౌరవంగా మెదలాలని, ప్రతి పురుషుడు మహిళలను గౌరవించిన రోజు సమాజంలో శాంతి విరాజిల్లుతుందన్నారు. ఎస్ ఐ కనకయ్య మాట్లాడుతూ... తల్లిగా భార్యగా చెల్లిగా కూతురుగా ఉంటూ ఎన్నో రకాల విధులు నిర్వహిస్తున్న మహిళను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వర్ డౌన్ ఇలా ఎల్ఆర్ఎస్ చేసేది ఎలా?

## -ఓపెన్‌కాని వెబ్‌సైట్ -ఈ నెల 31 వరకు ఫీజు లో 25 శాతం మినహాయింపు

## -ప్లాట్స్ ల యజమానులకు తప్పని ఇక్కట్లు

**నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ మార్చి 08 (ప్రజా కలం)**

జిల్లాలో ఎల్ఆర్ఎస్ ఫీజ్ చెల్లింపునకు వెబ్‌సైట్ కష్టాలు వచ్చి పడ్డాయి. ఫీజు చెల్లించి ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ప్రభుత్వం 25 శాతం డిస్కౌంట్ ఇచ్చి, ఈనెల 31 వరకూ డెడ్‌లైన్ పెట్టింది. దీంతో జిల్లాలో ఫీజ్ చెల్లించాలనుకుంటున్న వారు మున్సిపల్ ఆఫీస్‌కు వచ్చి వెనుదిరుగుతున్నారు. వెబ్‌సైట్ పని చేయకపోవడంతో ఫీజ్ చెల్లించలేకపోతున్నారు. ఈ వెబ్‌సైట్ అప్‌డేట్ చేయడానికి మరి కొన్ని రోజులు పట్టేలా ఉంది. దీంతో మరో వారం , 10 రోజుల తర్వాత రమ్మని ఇక్కడి సిబ్బంది దరఖాస్తుదారులకు చెబుతున్నారు. ఫోన్లు చేసి ఫీజు చెల్లించి రెగ్యులరైజ్? చేసుకోవచ్చని చెప్పి.. తీరా ఆఫీసుకు వెళితే ఆన్‌లైన్ పని చేయట్లేదని చెప్పటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

2020లో అప్లికేషన్ ఫీజు రూ. వెయ్యి చెల్లించి రెగ్యులరైజ్ కోసం వేలాది మంది అప్లికేషన్లు పెట్టుకున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి







ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తే.. ప్లాట్ల ఓనర్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజు ఎంత అనేది వస్తుంది. గతంలో ఆ ఫీజులు ఎక్కువ ఉన్నాయని ఎల్ఆర్ఎస్ పూర్తి కాలేదు. దీంతో ప్రభుత్వం డిస్కౌంట్ ప్రకటించింది. దీనిపై స్థానిక మున్సిపల్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సంబంధింత వ్యక్తులకు ఫోన్ చేసి మిగతా అమౌంట్? చెల్లించి రెగ్యులరైజ్? చేసుకోవాలని సూచిస్తున్నారు అలాగే మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసర్లు విస్తృతంగా ప్రచారం చేస్తు దరఖాస్తుదారుల సెల్ నంబర్లకు అప్లికేషన్ వివరాలతో మెసేజ్‌లు సైతం పంపుతున్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది దరఖాస్తుదారులు పోర్టల్ ఓపెన్ చేస్తున్నారు. ఒకే సారి ఎక్కువ మంది పోర్టలు ఓపెన్ చేస్తుండడంతో సర్వర్ ఎర్రర్ అని చూపిస్తోంది. ఎల్ ఆర్ఎస్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షలకుపైగా అప్లికేషన్లు రాగా ఇందులో సుమారు 9 లక్షల దరఖాస్తులనే పరిష్కరించారు. జీవో నెంబర్ 135 ఫిబ్రవరి 20 నే ఆదేశాలు వచ్చాయి. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది అందుకే మార్చ్ 10నుంచి స్కిం అమల్లోకి వచ్చిందని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. రెగ్యులరైజేషన్ వెయ్యి రూపాయలు కట్టిన ఒరిజినల్ రశీదు మరియు ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉంటే చాలు.

# జర్నలిస్ట్ సంతోష్ కుమార్ కుటుంబానికి కాప్రా ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం

మల్కాజిగిరి,మార్చ్08,(ప్రజా కలం ప్రతినిధి)

సీనియర్ జర్నలిస్టు,S1tv రిపోర్టర్ కమల్ సంతోష్ కుమార్ అకాల మృతి పట్ల కాప్రా ప్రెస్ క్లబ్ సంతాపాన్ని తెలియజేసింది. శనివారం ఉదయం సీనియర్ జర్నలిస్ట్ సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,సానుభూతి తెలియజేశారు. కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు అందించిన రూ 32,116 ఆర్థిక సహాయాన్ని సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సంతోష్ మృతి బాధాకరమని పేర్కొంటూ ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్,డి కిరణ్ కుమార్,కోశాధికారి యాట రాజు,కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు బెలిదే అశోక్,ఎం పల్లి పద్మా రెడ్డి,గుమ్మడి హరిప్రసాద్,కె వెంకటేష్ ,కీర్తి శ్రీనివాస్,జి శ్రీనివాసరావు,జి రోజా రాణి, వి రామచంద్ర మూర్తి,వి రవి, గంగి కృష్ణ,పి దిలీప్ కుమార్, డి శ్రీనివాసరావు,జి ఆంజనేయులు,ఎన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# మాటకు మాట... దెబ్బకు దెబ్బ.!

## తాటాకు చప్పుల్లకు భయపడేది లేదు.

## జిల్లా మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు.


రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 08 (ప్రజా కలం ప్రతినిధి)

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో మండల బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకుల పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాట్ల మధు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల గుండాగిరికి భయపడే వాళ్ళు లేరు అని అన్నారు. కేటీఆర్ విమర్శిస్తే మాటకు మాట అంటాం అని పేర్కొన్నారు. ప్రొద్దున లేచి ఎవరిని ముంచాలి అనే ఆలోచించే మీరు బిఆర్ఎస్ నేతలను విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. రెండు సార్లు సర్పంచ్ గా గెలిచినా వార్డు మెంబర్ గానైన గెలిచి చూపించు అని సవాల్ విసిరారు. కేకే మహేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టే ముందు కేటీఆర్ పోటో చూసి మాట్లాడితే బెటర్ అని సూచించారు. మేం అధికారంలో ఉన్నపుడు మీలాగా చిల్లర పనులు చేయలేదు హుందాగా ఉన్నాం అని అన్నారు. మీ అనుచరులు, పెంపుడు కుక్కలు తాగి పోన్ లో బెదిరింపులకు పాల్పడుతే భయపడతామా అని అన్నారు. సాగు నీళ్ళు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే మంత్రి,అధికారులతో మాట్లాడి రైతులకు అండగా నిలిచిన వ్యక్తి కేటీఆర్ అని అన్నారు. పోయినా సంవత్సరం రంగనాయక సాగర్ ద్వారా మండలానికి నీళ్లు ఇచ్చింది కేటీఆర్ అని నువ్వే కదా ఒప్పుకుంది అన్నారు. ఓడిపోయాననే అక్కసుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తి కేకే అని అన్నారు. పార్టీకి సంబంధం లేని ఓ సామాన్య రైతు ను జైల్లో పెట్టించిన సంస్కృతి మీది అని తెలిపారు. కేటీఆర్ ను రారా పోరా అంటే బట్టలు ఇప్పించి కొడుతా అన్నానే తప్ప చెప్పుతో కొడుత అని అనలేదు అన్నారు. చెంచగిరి పనులు చేస్తున్న మిమ్మల్ని చూసి మండల ప్రజలు తిట్టుకుంటున్నరు అని తెలిపారు. గ్రామంలో ఎవరికి వైద్య సహాయం కావాలన్నా వాళ్లకు అండగా ఉన్నాను. డాక్టర్ల దగ్గర కమిషన్ లు తీసుకున్నా అని ఆరోపించారు కదా మా గ్రామంలోకి వచ్చి దమ్ముంటే నిరూపించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్ల నిర్మాణం చేస్తే పంచకుండ ఆపింది మీ నాయకులే సిగ్గుండలి ఆరోపణలు చేయడానికి అని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి ఇలాంటి చెంచాగాళ్ళను పెంచి పోషిస్తున్నది ఇందుకేనా అని దుయ్యబట్టారు. జిల్లాకే నా గ్రామం తలమానికం. నేను బ్రతికున్న రోజులు గ్రామానికి సేవ చేస్తా అని అన్నారు. నెరెల్ల ఘటనలో కేటీఆర్ తో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకున్నాను అన్నారు. పద్ధతిగా మాట్లాడడం నేర్చుకో పిచ్చి,పిచ్చి మాటలు మాట్లాడకు అని అన్నారు. నేను బయపడేటోన్ని కాదు మాటకు మాట సమాధానం ఇస్త అని అన్నారు. దళితులను పావులుగా వాడుకుంటున్న వ్యక్తి కాంగ్రెస్ అని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి లేదని ఉడికించి కొట్టే రోజులు ఆసన్నమయ్యాయని అన్నారు. వచ్చేది మా ప్రభుత్వమేనని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ సమావేశంలో కుర్మా రాజయ్య, సావన పెల్లి పర్శరాములు,సీలివెరీ చిరంజీవి,మీసాల కృష్ణ,గుండు ప్రేమ్ కుమార్,కొయ్యడ రమేష్, అమర్ రావ్,బండి జగన్,ఆత్మకూరి చంటి యాదవ్,గుండి మహేష్, గోడిసేలా ఎల్లయ్య,కర్నె బాలయ్య, దొంతినేని చందర్ రావ్,నర్రా సతీష్ రెడ్డి,శ్రీకాంత్ రావ్.కృష్ణ రెడ్డి, కందుకూరు రామ గౌడ్,తిరుపతి, కడారి నవీన్ రెడ్డి,సత్తిరెడ్డి,నరేష్, పొన్నాల చక్రపాణి,జీవన్, మనరేందర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, ఒగ్గు లింఘం,తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో 8వ రోజు వార్షిక బ్రహ్మోత్సవాలు

## - "వైభవంగా యాదాద్రి లక్ష్మీనరసింహుడి తిరుకల్యాణం "
## - "కన్నుల పండువగా లక్ష్మీనరసింహుడి కళ్యాణ వైభోగం"
## - "అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహుడి కళ్యాణ వైభోగం"





**యాదగిరిగుట్ట, మార్చి 8 (ప్రజా కలం ప్రతినిధి)**

జగత్కల్యాణ కారకుడు, భక్తజనబాంధవుడు, ఆర్తత్రాణపరాయణుడు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 01వ తేదీ నుంచి ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు శనివారం ఉదయం శ్రీ మహావిష్ణు అలంకారం లక్ష్మీనరసింహ స్వామి గరుడ వాహన సేవ లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అలాగే రాత్రి 8:45 గంటలకు దివ్య విమాన రథోత్సవము జరుగుతుంది. కాగా లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవ తిరుకల్యాణ పర్వాలు శనివారం రాత్రి వైభవంగా కొనసాగాయి. యాదగిరికొండపై ఉత్తర తిరుమాఢ వీధిలోని తాత్కాలిక బ్రహ్మోత్సవ కల్యాణ వేదికపై అంగరంగ వైభవంగా కల్యాణ తంతును అర్చకులు, వేదపండితులు నిర్వహించారు. వివిధ రకాల పుష్పా లు, అరటి, మామిడి తోరణాలు, రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించిన కల్యా ణ వేదికపై అర్చకబృందం వేద మంత్రోచ్చారణ, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ లక్ష్మీనరసింహుల కల్యాణం కన్నుల పండువగా సాగింది. ముక్కోటి దేవతలు ఆహుతులుగా, చతుర్ముఖ బ్రహ్మాది దేవతల సమక్షంలో దేవదేవుడు నృసింహుడు లోక కల్యాణార్థం సముద్రుడి తనయ మహాలక్ష్మీ అమ్మవారి మెడలో వేద పండితులు నిర్ణయించిన సుముహూ ర్త ఘడియ తులా లగ్నంలో మాంగల్యధారణ చేశారు. ముందుగా పట్టు వస్త్రాలు, స్వర్ణ, వజ్రవైఢూర్య, ముత్యాల ఆభరణాలతో నవ వరుడిగా అలంకృతుడైన లోక కల్యాణకారకుడు మృగనరుడు నారసింహుడు గజవాహనం అధిరోహించగా, భక్తజనకోటికి సకల సంపదలను ప్రసాదించే మహాలక్ష్మీ అమ్మవారిని పుష్పాల పల్లకిలో మంగళవాయిద్యాలు.. మేళతాళాలు.. భక్తజనుల జయ జయ ధ్వానాలు, రుత్వికుల వేదపారాయణాలు.. ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ ఆలయ తిరువీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తూ బ్రహ్మోత్సవ కల్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చారు. స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను బ్రహ్మోత్సవ కల్యాణమండపం పై ఎదురెదురుగా అధిష్ఠింపజేశారు. జగద్రక్షకుడు లక్ష్మీనృసింహుల కల్యాణ వేడుకలను శ్రీవైష్ణవ పాంచారాత్రగమ శాస్త్రరీతిలో దేవతల సైన్యాధ్యక్షుడు విశ్వక్సేనుడికి తొలి పూజలతో శ్రీకారం చుట్టారు. నూతన కల్యాణమూర్తులు స్వామి, అమ్మవార్లకు అర్చకులు రక్షాసూత్రధారణ చేసి వేద ప్రాశస్త్యమైన మంత్రోచ్ఛరణతో నృసింహుడికి యజ్ఞోపవీత్రధారణ తంతు నిర్వహించా రు. దేవదేవుడు నృసింహుడికి లక్ష్మీ అమ్మవారి తండ్రి సముద్రుడు పాద ప్రక్షాళన చేసిన అనంతరం కన్యాదానం చేశారు. బ్రహ్మోత్సవ కల్యాణంలో వధూవరులు నరసింహుడు, మహాలక్ష్మీ అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర, బెల్లం అలంకరించే ఘట్టాలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. అనంతరం 'మాంగల్యం తంతు నానేనా, లోకరక్షణ హేతునా' అనే అర్చకుల వేద మంత్రోచ్ఛరణ, భక్తజనుల గోవింద నామస్మరణ నడుమ అమ్మవారి మెడలో మాంగల్యధారణ కొనసాగింది. నూతన కల్యాణమూర్తులు లక్ష్మీనృసింహులను ముత్యాల తలంబ్రాలతో ఆచార్యులు కొలిచారు. కల్యాణ వేడుకల అనంతరం నూతన కల్యాణమూర్తులు స్వామి, అమ్మవార్లను పక్కపక్కన కూర్చుండబెట్టిన అర్చకులు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. లక్ష్మీనృసింహుల బ్రహ్మోత్సవ తిరుకల్యాణ పర్వాలను దేవస్థాన ప్రధానార్చకులు నల్లన్‌థిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో అర్చకబృందం నిర్వహించగా, ఆలయ అనువంశిఖ ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, మంగళగిరి నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి భాస్కర్‌రావు, ఎంపీ చమల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com